
సాక్షి 24|7
ప్రకాశం
మంగళవారం 2-1-2018

స్వాగత గీతిక



కొత్త సంవత్సరం ఎన్నో ఆశలు, ఆశయాలను మోసుకొచ్చింది. జిల్లా అంతటా ఉత్సాహం ఉప్పొంగింది. ఆదివారం అర్ధరాత్రి నుంచే న్యూ ఇయర్ హడావుడి మొదలైంది. సోమవారం ఉదయం నుంచే స్వీట్, బేకరీ షాప్‌ల వద్ద కొనుగోలుదారులతో సందడి నెలకొంది. శ్రేయోభిలాషుల పలకరింపులు, ఆత్మీయుల ఆలింగనాలు.. స్మార్ట్‌ఫోన్లలో బంధుమిత్రుల శుభాకాంక్షలు, రంగవల్లులతో నవ వత్సరానికి ఘన స్వాగతం పలికారు.



దర్శిలోని మోడల్ స్కూలు ప్రాంగణంలో ప్రారంభానికి సిద్ధం చేసిన శిలాఫలకాలు

బాబొస్తారు... హామీలు తెస్తారు

- జిల్లాకు వచ్చిన ప్రతీసారీ హామీల వల్లెవేత
- నేడు ముఖ్యమంత్రి చంద్రబాబు జిల్లాకు రాక
- మూడున్నరేళ్లుగా ఏ ఒక్కటి నెరవేర్చని వైనం
- దర్శిలో జన్మభూమి సభకు హాజరుకానున్న టీడీపీ అధినేత

సాక్షి ప్రతినిధి, ఒంగోలు:

వెనుకబడిన ప్రకాశం జిల్లాను అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తాం... ఇది ముఖ్యమంత్రి చంద్రబాబు జిల్లాకు వచ్చిన ప్రతిసారీ చెప్పే మాట. గత సార్వత్రిక ఎన్నికల నాటి నుంచి ఆయన జిల్లాకు వచ్చిన ప్రతిసారీ ఏవో కొత్త హామీలు ఇస్తూనే ఉన్నారు. పాత హామీలనే మళ్లీ మళ్లీ వల్లె వేస్తూనే ఉన్నారు. మూడున్నరేళ్ల పాలన ముగుస్తున్నా అందులో ఏ ఒక్కటీ నెరవేర్చిన దాఖలాలు మాత్రం లేవు. తాజాగా ఆయన మంగళవారం జిల్లాకు రానున్నారు. సీఎం పర్యటనకు రాష్ట్ర అటవీ శాఖ మంత్రి శిద్దా రాఘవరావు సొంత నియోజకవర్గం దర్శిలో ఏర్పాట్లు పూర్తి చేశారు. దర్శిలో జరగనున్న జన్మభూమి–మాఊరు కార్యక్రమంలో పాల్గొనడంతో పాటు స్థానికంగా పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేస్తారు.

ముఖ్యమంత్రి జిల్లాకు వచ్చిన ప్రతిసారీ హామీలిస్తున్నారే కారీ, వాటి ఆచరణపై ఎలాంటి శ్రద్ధ చూపడం లేదు. ప్రధానంగా జిల్లాకు ప్రాణాధారమైన వెలిగొండ ప్రాజెక్టును అధికారంలోకి వచ్చిన మరుసటి ఏడాదే పూర్తి చేస్తామని బాబు గట్టిగా చెప్పారు. ఈ లెక్కన 2016 నాటికే ప్రాజెక్టు ద్వారా నీరందించాల్సి ఉంది. 2018 సంవత్సరం కూడా వచ్చేసింది. ఇప్పటికీ ప్రాజెక్టు పనులు 71 శాతానికి మించి పూర్తి కాలేదు. మిగిలిన పనులు ఎప్పటికీ పూర్తవుతాయో తెలియడం లేదు. బడ్జెట్‌లో నిధులివ్వకపోవడంతో కాంట్రాక్టర్లు చేసిన పనులకు కూడా బిల్లులిచ్చే పరిస్థితి లేదు. దీంతో పనులు ముందుకు సాగడం లేదు. వెలిగొండ పూర్తయితేనే జిల్లా అభివృద్ధి సాధ్యమవుతోంది. సాగు, తాగు నీరు ఇబ్బందులు తీరతాయి.

ప్రకటనల్లోనే పరిశ్రమలు..

ఇక పారిశ్రామికాభివృద్ధికి నీరే ప్రధాన ఆధారం. ప్రభుత్వం పెద్ద ఎత్తున దొనకొండ, కనిగిరి ప్రాంతాల్లో పరిశ్రమలు ఏర్పాటు చేస్తామని పదే

- మిగతా 2లో ▶

చిన్నబోతున్న

చిరుధాన్యాల సాగు

- ఏటా తగ్గిపోతున్న పంటల సాగు విస్తీర్ణం
- రైతులను ప్రోత్సహించడంలో వ్యవసాయ శాఖ నిర్లక్ష్యం
- పట్టించుకోని ఉన్నతాధికారులు

10లో



తీరని విషాదం



మృతులు వెంకటేశ్వర్లు, బ్రహ్మయ్య (ఫైల్)

సంఘటనా స్థలంలో నుజ్జయిన ద్విచక్ర వాహనాలు

స్నేహితులతో కలసి కొత్త సంవత్సర వేడుకలు జరుపుకోవాలనుకున్న వారి కలలు కల్లలయ్యాయి. అప్పటి దాకా బైక్‌పై తిరుగుతూ అందరికీ శుభాకాంక్షలు చెబుతూ సందడి చేసిన యువకులు రోడ్డు ప్రమాదంలో ప్రాణాలొదిలారు. ఎదురెదురుగా వస్తున్న రెండు ద్విచక్రవాహనాలు ఢీకొన్న ఘటనలో ఇద్దరు మృతి చెందగా మరొకరు తీవ్రంగా గాయపడ్డారు. ముండ్లమూరు మండలం భీమవరం వద్ద ఆదివారం అర్ధరాత్రి చోటుచేసుకున్న ఈ ఘటన రెండు గ్రామాల్లో తీరని విషాదం మిగిల్చింది.

- 7లో..



మల్లవరం వద్ద పార్కులో సేదతీరుతున్న పర్యాటకులు

మల్లవరంలో పర్యాటకుల సందడి

మద్దిపాడు: ప్రఖ్యాతిగాంచిన మల్లవరం రిజర్వాయర్ సోమవారం సాయంత్రం పర్యాటకుల సందడితో కళకళలాడింది. నూతన సంవత్సరం కావటంతో పర్యాటకులు మల్లవరం వెంకటేశ్వరస్వామిని దర్శించుకుని స్వామివారి తీర్థప్రసాదాలు తీసుకున్నారు.రిజర్వాయర్ వద్ద ఉన్న పార్కులో చిన్నారులు స్పింక్లర్ల ద్వార పడుతున్న నీటిలో తడుస్తూ కేరింతలు కొట్టారు. చిన్నారులు గుర్రంపై స్వారీ చేశారు.అక్కడికి వచ్చిన వారు సెల్ఫీలు దిగారు.



స్పిల్‌వేపై సెల్ఫీ తీసుకుంటున్న యువతులు

నవోత్సాహం

- వైఎస్సార్ సీపీలో జోష్ నింపిన న్యూ ఇయర్ వేడుకలు
- ఒంగోలు నగరంలో పార్టీ శ్రేణుల కోలాహలం



మాజీ మంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డి దంపతులకు గజమాల వేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు చెబుతున్న వైఎస్సార్ సీపీ శ్రేణులు



ఒంగోలు పార్లమెంట్ సభ్యుడు వైవీ సుబ్బారెడ్డికి పుష్పగుచ్ఛం అందజేస్తున్న వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మహిళా విభాగం నేతలు

సాక్షి ప్రతినిధి, ఒంగోలు:

జిల్లా కేంద్రంలో సోమవారం నిర్వహించిన నూతన సంవత్సర వేడుకలు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో మరింత జోష్ నింపాయి. పార్టీ శ్రేణులు జిల్లా నలుమూలల నుంచి పెద్ద ఎత్తున ఒంగోలు తరలివచ్చినన నాయకులు, కార్యకర్తలు న్యూ ఇయర్ వేడుకల్లో పాల్గొనడం ఆ పార్టీలో ఉత్సాహాన్ని ఉరకలెత్తించింది. ఈ వేడుకలకు మాజీ మంత్రి, వైఎస్సార్ సీపీ ఒంగోలు పార్లమెంటరీ అధ్యక్షుడు బాలినేని శ్రీనివాసరెడ్డి, ఒంగోలు పార్లమెంటు సభ్యుడు వైవీ సుబ్బారెడ్డిలు హాజరయ్యారు. పార్టీ ముఖ్య నేతలిద్దరూ స్థానికంగా ఉండటంతోపాటు వారి నివాసాల్లో వేడుకలను ఘనంగా నిర్వహించారు. పార్టీ ఎమ్మెల్యేలు, నియోజకవర్గ ఇన్‌చార్జులు, ముఖ్యనేతలు, కార్యకర్తలు, అభిమానులు వేలాదిగా తరలివచ్చారు. దీంతో నగరంలో కోలాహలం నెలకొంది. వేడుకలకు తరలివచ్చిన కార్యకర్తలకు బాలినేని భోజన వసతి కల్పించారు. అటు టీడీపీలో ఎమ్మెల్సీ కరణం బలరాం ఇంటి వద్ద జరిగిన వేడుకలకు మినహా ఆ పార్టీ మిగిలిన నేతలు ఇళ్ల వద్ద జరిగిన కార్యక్రమాలకు జనం అంతంత మాత్రంగానే హాజరయ్యారు. ఇది అధికార పార్టీ శ్రేణులను డీలా పడేలా చేసింది. ఇదే సమయంలో వైఎస్సార్‌సీపీ నేతలు నిర్వహించిన వేడుకలకు జనసందోహం పెరిగింది. ఇది వైసీపీ శ్రేణుల్లో మరింత ఆత్మవిశ్వాసాన్ని నింపింది.

బాబొస్తారు.. హామీలు తెస్తారు

▶మొదటి పేజీ తరువాయి

పదే చెబుతోంది. ఈ రెండు ప్రాంతాల్లో తాగేందుకు కూడా సక్రమంగా నీరు లేని పరిస్థితి నెలకొంది. పుష్కలంగా నీరు ఉంటేనే పరిశ్రమల ఏర్పాటు సాధ్యమవుతోంది. ఈ లెక్కన వెలిగొండ పూర్తయితే తప్ప ఈ ప్రాంతంలో నీరు దొరికే పరిస్థితి లేదు. పారిశ్రామికవేత్తలు ఇదే చెబుతున్నారు. చంద్రబాబు సర్కారుకు జిల్లా పట్ల చిత్తశుద్ధి లేకపోవడం వల్లే వెలిగొండ ప్రాజెక్టు పూర్తి చేయడం లేదన్న ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.

జిల్లాను విడువని కరవు..

ఇక జిల్లాకు సంబంధించి రామాయపట్నం పోర్టును ఏర్పాటు చేస్తామని గత ఎన్నికల్లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు హామీ ఇచ్చాయి. ఇప్పుడు కేంద్రం రామాయపట్నం పోర్టు సంగతి పట్టించుకోవడం లేదు. ఇక జిల్లా తీవ్ర వర్షాభావ పుణ్యమా అని వరుస కరువులతో కొట్టుమిట్టాడుతోంది. మూడేళ్లుగా చినుకు లేక తిండి గింజలు, పశువుల మేత గగనంగా మారింది. సాగర్‌లో నీరున్నా వరి పంటతో ఆరుతడి పంటలకు నీరిచ్చే పరిస్థితి లేదు. కనీసం ఒక పంటకైనా నీరు ఇచ్చి ఉంటే రైతులు తిండిగింజలు, పశువుల మేత పండించుకునే అవకాశం ఉండేది. సాగర్ నీటి కోసం జిల్లా నేతలు ఒత్తిడి తీసుకురావడంలో విఫలమయ్యారు. ఇక జిల్లాలోని సుబాబుల్, జామాయిల్, పొగాకు రైతుల కష్టాలు ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్నట్లుగా ఉంది. గిట్టుబాటు ధరల్లేక పెట్టుబడులు కూడా రాక రైతులు లబోదిబోమంటున్నారు.

పరిశ్రమల ఊసేది?

జిల్లాలో కరువుతో ఆత్మహత్యలు చేసుకున్న రైతులకు పరిహారం ఇవ్వలేదు. కౌలు రైతులకు రుణాలిచ్చేందుకు బ్యాంకులు ససేమిరా అంటున్నాయి. జిల్లాకు పెద్ద ఎత్తున పరిశ్రమలు, యూనివర్సిటీలు అంటూ హామీలిచ్చినా అవి నెరవేరలేదు. ఒంగోలులో హైదరాబాద్ స్థాయిలో శిల్పారామన్ అన్నారు. వెటర్నరీ యూనివర్సిటీ, మైనింగ్ యూనివర్సిటీ ఇస్తామని చెప్పారు. దర్శిలో అంతర్జాతీయ డ్రైవింగ్ స్కూలు అంటూ శిలాఫలకం వేశారు. పరిశ్రమలకు 25 వేల ఎకరాల భూమిని సేకరించినట్లు చెబుతున్నా.. ఒక్క పరిశ్రమా రాలేదు. అద్దంకిలో బల్లికురవలోని భవనాశి రిజర్వాయర్, యర్రం చినపోలిరెడ్డి రిజర్వాయర్ పనులు పూర్తి చేస్తామని హామీ ఇచ్చిన నెరవేరలేదు. గిద్దలూరు నియోజకవర్గంలో తాగునీటి సమస్య పరిష్కారానికి దూపాడు ప్రాజెక్టు ద్వారా '285కోట్లతో పైప్‌లైను వేసి నీటిని సరఫరా చేస్తామని చెప్పారు. నేటికి సాకారం కాలేదు. 15 ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్న గుండ్లమోటు ప్రాజెక్టును పూర్తి చేస్తామని, ఆయకట్టుకు నీరందిస్తామని చెప్పారు. కందుకూరులోని సోమశిల ఉత్తర కాలువ పూర్తి కాలేదు. రాళ్ళపాడు ఎడమ కాలువ పొడిగింపు పనులు పూర్తి చేస్తామని హామీ ఇచ్చిన అవి చేయలేదు. ఇక సాగర్ కింద చివరి ఆయకట్టుకు నీరిస్తామన్న అది నెరవేరడం లేదు. ఇలా జిల్లా ప్రజలకు చంద్రబాబు ఇచ్చిన నీ ఏ ఒక్క హామీ నెరవేరిన పాపాన పోలేదు.



సభా ప్రాంగణాన్ని పరిశీలిస్తున్న మంత్రి శిద్దా, కలెక్టర్

సీఎం పర్యటన విజయవంతం చేయండి: మంత్రి శిద్దా

దర్శి: ముఖ్యమంత్రి చంద్రబాబు పర్యటనను విజయవంతం చేయాలని అటవీ, పర్యావరణ, శాస్త్ర సాంకేతిక శాఖ మంత్రి శిద్దా రాఘవరావు కోరారు. దర్శి మోడల్ స్కూల్ ప్రాంగణంలో జరిగే జన్మభూమి-మాఊరు కార్యక్రమానికి ముఖ్యమంత్రి హాజరుకానున్న నేపథ్యంలో సీఎం పర్యటన ఏర్పాట్లను ఆయన సోమవారం పరిశీలించారు. కలెక్టర్ వినయ్‌చంద్, జాయింట్ కలెక్టర్ నాగలక్ష్మిలతో చర్చించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ సీఎం పర్యటన వివరాలు వెల్లడించారు. దర్శి నియోజకవర్గంలోని పంచాయతీరాజ్ శాఖ, గ్రామీణాభివృద్ధిశాఖ, ఎన్టీఆర్ జలసిరి ఫేజ్-2,నాబార్డ్ ఆర్ఐడీఎఫ్ క్రింద 190 మంది లబ్ధిదారులకు 7.60 కోట్ల రూపాయలతో నిర్మించి వ్యవసాయ బోర్లు ప్రారంభిస్తారన్నారు. ముండ్లమూరు మండలం చిలకలేరు కాలువ పై చెక్‌డ్యాం, పంట కాలువల పునరుద్ధరణ కోసం రూ.647.6కోట్లతో 955 ఎకరాల ఆయకట్టు అభివృద్ధి పనులు ప్రారంభిస్తారని చెప్పారు. చంద్రన్నబాట పథకంలో 13,14 ఆర్థిక సంఘం, ఎన్ఆర్ఈజీఎస్ నిధులతో దర్శి గ్రామంలో 7 కోట్ల రూపాయలతో నిర్మించిన సిమెంట్ రోడ్లు, రూ.1.50 కోట్లతో 33/11 కేవీ విద్యుత్ ఉపకేంద్రాన్ని, రూ.92.10 కోట్లతో ఆర్అండ్‌బీ, భవనాల శాఖ ద్వారా చేపట్టిన 16 పనులను ప్రారంభిస్తారని తెలిపారు. ముండ్లమూరు మండలంలోని గంగన్నపాలెం, మక్కెన వారి పాలెం, ముండ్లమూరులలో రాష్ట్ర నీటి పారుదల అభివృద్ధి సంస్థ ద్వారా రూ.45.99 కోట్లతో నిర్మించిన ఎత్తిపోతల పథకాలను ప్రారంభిస్తారని చెప్పారు. దర్శిలో రూ.2 కోట్లతో నిర్మించిన క్రీడా వికాస కేంద్రాన్ని, కోటి రూపాయలతో నిర్మించిన పల్లెవనం పార్కును ప్రారంభిస్తారన్నారు. దర్శిలోని వేదిక నుంచే డిజిటల్ రిమోట్ ద్వారా ముఖ్యమంత్రి ఈ ప్రారంభోత్సవాలు చేస్తారని శిద్దా చెప్పారు.

సీఎం టూర్ షెడ్యూల్ ఇదీ..

- ✔ మంగళవారం మధ్యాహ్నం 12గంటలకు ముఖ్యమంత్రి చంద్రబాబు హెలికాప్టర్‌లో బయలు దేరి 12.45గంటలకు దర్శికి చేరుకుంటారు.
- ✔ 1.00 గంటకు రంగోలీ ముగ్గుల పోటీ, వివిధ గ్రామీణ క్రీడలను తిలకిస్తారు.
- ✔ 1.10 గంటలకు మోడల్ స్కూలు మైదానంలో ఏర్పాటు చేసిన అభివృది పథకాల స్టాల్స్‌ను పరిశీలిస్తారు.
- ✔ 2.00 గంటలకు పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తారు.
- ✔ 4.30 గంటలకు జన్మభూమి-మా ఊరు కార్యక్రమంలో పాల్గొంటారు.
- ✔ ఆ తరువాత హెలికాప్టర్‌లో తిరుగు పయనమవుతారు.

నగరపాలక సంస్థలో సిబ్బంది కొరత

ఒంగోలు అర్బన్:



- సిబ్బందిని వణికిస్తున్న ఏసీబీ ఫోబియా
- పర్మినెంట్ ఉద్యోగులపై ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల పెత్తనం
- అన్నీ విభాగాల్లో నత్తనడకన సాగుతున్న పనులు

నగరపాలక సంస్థ కార్యాలయంలో సిబ్బంది కొరత వేధిస్తోంది. ఒంగోలు మున్సిపాలిటీ నుంచి నగరపాలక సంస్థగా 2012లో మార్పు చెందినా ఇంత వరకు నగరపాలక సంస్థకు కొత్త పోస్టులు కేటాయించలేదు. ఏళ్లు గడుస్తున్నా ప్రభుత్వం ఆ దిశగా ఉద్యోగుల భర్తీ చేయడం లేదు. నగరపాలక సంస్థలో ఉన్న అన్నీ విభాగాల్లో కొన్ని పోస్టులు ఖాళీగా ఉన్నాయి. ఉన్నతాధికారులు మాత్రం సిబ్బంది కొరత తీర్చేందుకు చర్యలు తీసుకున్న దాఖాలాలు లేవు. మరో వైపు ఇటీవలే రెండుసార్లు ఏసీబీ దాడులు జరగడంతో ఉద్యోగులు ఏసీబీ ఫోబియాతో వణికిపోతున్నారు. ఉద్యోగులు తమ సీట్లలో కూర్చోవాలంటే నిప్పుల కుంపటిపై కూర్చున్నట్లు భావిస్తున్నారు. ఏసీబీ నగరపాలకంపై నిఘా ఉంచిందనే ప్రచారం జోరుగా సాగుతుండటంతో ఉద్యోగులు అభద్రతాభావంలో ఉన్నట్లు కనిపిస్తోంది. పట్టణ ప్రణాళికా విభాగంలో బిల్డింగ్ ఇన్స్పెక్టర్లు ఒక్కరు కూడా లేరు. టీపీఎస్‌లు ఇద్దరు మాత్రమే ఉన్నారు. అదే విధంగా నాలుగు శానిటేషన్ డివిజన్లలో ప్రస్తుతం ఇద్దరు మాత్రమే శానిటరీ ఇన్స్పెక్టర్లు ఉన్నారు. మరొకరు ఇన్‌చార్జ్‌గా పనిచేస్తున్నారు. ఉన్న శానటరీ ఇన్‌స్పెక్టర్లపై పనిభారం పడింది. దీంతో నగరంలో పారిశుద్ధ్యం మెరుగుపడే పరిస్థితి లేదనేది అర్థమవుతోంది. ఇంజినీరింగ్ విభాగంలోనూ సరిపడా సిబ్బంది లేకపోవడంతో టెండర్ల నిర్వహణ, ఇతర పనుల్లో జాప్యం జరుగుతోంది. రెవెన్యూ విభాగంలోనూ ఆర్ఐ, బిల్ కలెక్టర్ పోస్టులు మరికొన్ని అవసరం ఉంది. మార్చి నెల వస్తుండటంతో పన్నుల వసూలు ఏ స్థాయిలో జరుగుతుందో వేచి చూడాలి.

సమన్వయం అంతంత మాత్రమే

ఉన్న సిబ్బంది మధ్య సమన్వయం లేకపోవడం, ఒక్కో ఉద్యోగికి రెండు, మూడు పోస్టులు కేటాయించడంతో పని ఒత్తిడి పెరిగింది. దానికితోడు ప్రతి నెలా 1వ తేదీ నుంచి 10వ తేదీ వరకు ఫించన్ల పంపిణీ ఉండటంతో ఆ పది రోజులు కార్యాలయంలో పనులు జరగడం లేదు. కమిషనర్ మెతక వైఖరితో పాటు తెలుగు తమ్ముళ్ల పెత్తనంతో నగరపాలకంలో పాలన దాదాపుగా పడకేసినట్లే. దీని వలన ప్రజలకు సంబంధించిన పనులతో పాటు, కార్యాలయానికి సంబంధించిన పనులు నత్తనడకన సాగుతున్నాయి. పారిశుద్ధ్య విభాగం కార్మికులు ఇప్పటికే పలుసార్లు 279 జీఓని రద్దు చేయాలంటూ ధర్నాలు, సమ్మెలు చేశారు. దీంతో పారిశుద్ధ్య పనులకు ఆటకం తప్పడం లేదు.

ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల నిర్లక్ష్యం

సిటిజన్ చార్టర్‌లో పనిచేస్తున్న ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు జవాబుదారీతనం లేకుండా పనిచేస్తున్నరనే ఆరోపణలు ఉన్నాయి. అంతేకాకుండా శానిటేషన్ విభాగంలో కార్మికులుగా, కంప్యూటర్ ఆపరేటర్లుగా నియమించిన పలువురు ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు అధికార పార్టీ, కొంతమంది ఉన్నతాధికారుల సహకారం ఉండటంతో పర్మినెంట్ ఉద్యోగులపై పెత్తనం చెలాయిస్తూ అవినీతికి తెగబడుతున్నారనే విమర్శలూ ఉన్నాయి. పలుకుబడితో ఔట్ సోర్సింగ్ ఉద్యోగాల్లో చేరిన వారితోనే ఇబ్బందులు, అవినీతి, అక్రమాలు జరుగుతున్నాయని పర్మినెంట్ ఉద్యోగులు చెప్పడం గమనార్హం. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి నగర పాలక కార్యాలయంలో ప్రజాసేవలు సక్రమంగా జరిగేలా చూడాలని, సిబ్బంది కొరత తీర్చాలని ఉద్యోగులు కోరుతున్నారు.

జిల్లా కోర్టులో నూతన సంవత్సర వేడుకలు

ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా జడ్జి ప్రియదర్శిని



సన్మానం అందుకున్న జిల్లా జడ్జి, ఇతర న్యాయమూర్తులు

ఒంగోలు సెంట్రల్: నగరంలోని జిల్లా కోర్టులో నూతన సంవత్సర వేడుకలను బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి బార్ అసోసియేషన్ అధ్యక్షుడు బొడ్డు భాస్కరరావు అధ్యక్షత వహించారు. జిల్లా జడ్జి ఎంజీ ప్రియదర్శిని ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ న్యాయవాదులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. న్యాయవాది హనుమారెడ్డి తెలుగు నిఘంటువులు అందించారు. కార్యక్రమంలో సీనియర్ సివిల్ జడ్జిలు టి. రాజా వెంకటాద్రి, ఆర్.శరత్, పీపీ ఎస్.శివరామకృష్ణ ప్రసాద్, ఏపీపీ కరణం వాసుదేవరావు, బార్ అసోసియేషన్ కార్యదర్శి బీవీ శివరామకృష్ణ, న్యాయవాదులు పాల్గొన్నారు.

బధిర విద్యార్థులకు పోలీసుల పండ్ల పంపిణీ



బధిర విద్యార్థులకు పండ్లు పంపిణీ చేస్తున్న డీఎస్పీ శ్రీనివాసరావు

ఒంగోలు క్రైం:

నూతన సంవత్సరానికి పురస్కరించుకొని ఒంగోలు డీఎస్పీ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో సోమవారం ఒంగోలులోని బధిరుల పాఠశాల విద్యార్థులకు పండ్లు పంపిణీ చేశారు. ఒంగోలు పోలీస్ సబ్ డివిజన్ పరిధిలోని సీఐలు, పోలీస్ సిబ్బంది బధిరుల పాఠశాలలో విద్యార్థిని, విద్యార్థులకు పండ్లు, బిస్కెట్లు, పెన్నులు అందజేశారు. ఈ సందర్భంగా ఒంగోలు డీఎస్పీ శ్రీనివాసరావు మాట్లాడుతూ చిన్నారులైన విద్యార్థులను ప్రోత్సహించడమే లక్ష్యంగా 2018 సంవత్సర ప్రారంభంలో సేవా కార్యక్రమం చేపట్టినట్లు పేర్కొన్నారు. అవయవ లోపం అనేది ప్రస్తుత సాంకేతిక పరిజ్ఞానం ఉన్న నేపథ్యంలో సమస్యే కాదన్నారు. సాధారణ విద్యార్థుల మాదిరిగానే బధిరుల పాఠశాలకు సంబంధించిన పాఠశాల విద్యార్థులు అన్నీ రంగాల్లో ముందుకెళ్తున్నారంటూ ప్రశంసించారు. కార్యక్రమంలో ఒంగోలు ఒన్‌టౌన్, టూటౌన్, తాలూకా, రూరల్, సింగరాయకొండ సీఐలు ఎండీ ఫిరోజ్, ఎన్.సురేష్‌కుమార్‌రెడ్డి, గంగా వెంకటేశ్వర్లు, ఎం.వెంకటకృష్ణ, పి.దేవప్రభాకర్‌తో పాటు ఎస్ఐలు నాయబ్‌రసూల్, షమీవుల్లా, ఒంగోలు సబ్‌డివిజన్ పోలీసులు పాల్గొన్నారు.

నూతన ఆలోచనలతో ముందుకు సాగాలి

నూతన సంవత్సర వేడుకల్లో కలెక్టర్



తల్లితో కలిసి కేక్ కట్ చేస్తున్న కలెక్టర్ వినయ్‌చంద్



కలెక్టర్‌కు శుభాకాంక్షలు చెబుతున్న డీఆర్ఓ ప్రభాకర్‌రెడ్డి, ఇతర అధికారులు, సిబ్బంది కుటుంబ సభ్యులు

ఒంగోలు టౌన్: జిల్లా సమగ్రాభివృద్ధికి అధికారులు కృషి చేయాలని కలెక్టర్ వి.వినయ్‌చంద్ ఉద్బోధించారు. నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని నూతన ఆలోచనలతో అధికారులు ముందుకు సాగాలని సూచించారు. నూతన సంవత్సర దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా అధికారులు సోమవారం కలెక్టర్‌ను ఆయన క్యాంపు కార్యాలయంలో కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వినయ్‌చంద్ మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు ప్రజలకు అందించాలన్నారు. కలెక్టర్‌ను కలిసి అభినందనలు తెలిపిన వారిలో శాసనమండలి సభ్యుడు మాగుంట శ్రీనివాసులురెడ్డి, చీరాల శాసనసభ్యుడు ఆమంచి కృష్ణమోహన్, ఎస్పీ సత్యఏసుబాబు, అడిషనల్ ఎస్పీ ఉదయరాణి, జాయింట్ కలెక్టర్ ఎస్. నాగలక్ష్మి, జాయింట్ కలెక్టర్–2 మార్కండేయులు, జిల్లా రెవెన్యూ అధికారి డాక్టర్ ఎన్.ప్రభాకరరెడ్డి, సీపీఓ కేటీ వెంకయ్య, ఒంగోలు ఆర్‌డీఓ శ్రీనివాసరావు, డీఆర్‌డీఏ పీడీ ఎంఎస్ మురళి, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ జయరామ్, సాంఘిక సంక్షేమశాఖ డీడీ లక్ష్మీ సుధ, బీసీ సంక్షేమాధికారి లక్ష్మీదుర్గ, గిరిజన సంక్షేమాధికారి రాజ్యలక్ష్మి, వ్యవసాయశాఖ జేడీ మురళీకృష్ణ, పశుసంవర్ధకశాఖ జేడీ రవీంద్రనాథ్ ఠాగూర్, మత్స్య శాఖ జేడీ బలరాం, ఉద్యానశాఖ ఏడీలు హరిప్రసాద్, జెన్నమ్మ, ఏపీఎంఐపీ పీడీ రవీంద్రబాబు, డీఎస్‌డీఓ యతిరాజ్, సర్వే అండ్ ల్యాండ్స్ ఏడీ సురేంద్ర, మెప్మా పీడీ అన్నపూర్ణ, డీఎంహెచ్‌ఓ రాజ్యలక్ష్మి, అడిషనల్ డీఎంహెచ్‌ఓ పద్మావతి, డీసీహెచ్ఎస్ ఉషా, జిల్లా పౌరసరఫరాల అధికారి వెంకటేశ్వర్లు, జిల్లా పంచాయతీ అధికారి ప్రసాద్, మార్కెటింగ్ శాఖ ఏడీ రఫీ, పరిశ్రమల కేంద్రం జిల్లా మేనేజర్ ఆనంద్‌మోహన్, ఒంగోలు మునిసిపల్ కార్పొరేషన్ కమిషనర్ వెంకటకృష్ణతో పాటు పలు శాఖల అధికారులు కలెక్టర్‌ను కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఏపీఆర్ఎస్ఏ జిల్లా నాయకులు, వీఆర్ఓ అసోసియేషన్ జిల్లా నాయకులు కలెక్టర్‌ను కలిసి శుభకాంక్షలు తెలిపారు. తొలుత కలెక్టర్ వినయ్‌చంద్ తన తల్లితో కలిసి కేక్ కట్ చేశారు.

ఎస్పీకి నూతన సంవత్సర శుభాకాంక్షలు



ఎస్పీకి శుభాకాంక్షలు చెబుతున్న ఎన్‌జీవో సంఘ నాయకులు

ఒంగోలు క్రైం:

నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని ఎస్పీ బి.సత్యఏసుబాబుకు జిల్లా పోలీసు ఆఫీసర్స్ అసోసియేషన్ నాయకులతో పాటు పలు సంఘాల నాయకులు సోమవారం శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్పీని ఆయన చాంబర్‌లో పోలీస్ ఆఫీసర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు నర్రా వెంకటరెడ్డి, రాష్ట్ర అసోసియేటెడ్ కార్యదర్శి ఎల్.రామనాథంతో పాటు పలువురు నాయకులు కలిసి ప్రత్యేకంగా శుభాకాంక్షలు తెలిపారు. ఎన్‌జీవో అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు బండి శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శి కె.శరత్ బాబులు కూడా ఎస్పీని కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. వారి వెంట అసోసియేషన్ నాయకులు కృష్ణారెడ్డితో పాటు పలువురు ఉన్నారు.

భవిష్యం

మేషం: రహస్య విషయాలు తెలుసుకుంటారు. ప్రతిభ వెలుగులోకి వస్తుంది. ఆర్థిక ప్రగతి. కొన్ని సమస్యలు తీరతాయి. వ్యాపారాలు విస్తరిస్తారు. ఉద్యోగులకు హోదాలు.

వృషభం: పనుల్లో స్వల్ప ఆటంకాలు. వృథా ఖర్చులు. కుటుంబసభ్యులతో మాట పట్టింపులు. ఆలయాలు సందర్శిస్తారు. వృత్తి, వ్యాపారాలలో ఒత్తిడులు.



మిథునం: ప్రముఖులతో పరిచయాలు. సంఘంలో గౌరవం పెరుగుతుంది. ఆశ్చర్యకరమైన విషయాలు తెలుస్తాయి. వ్యాపారాలలో లాభాలు. ఉద్యోగులకు చిక్కుల నుంచి విముక్తి.

కర్కాటకం: శ్రమాధిక్యం. పనుల్లో అవాంతరాలు. వ్యయప్రయాసలు. మిత్రులతో కలహాలు. ఆలయాలు సందర్శిస్తారు. వృత్తి, వ్యాపారాలలో ఊహించని మార్పులు.

సింహం: కుటుంబంలో శుభకార్యాలు. ఆర్థికాభివృద్ధి. కీలక నిర్ణయాలు. వ్యవహారాలలో విజయం. విందువినోదాలు. వ్యాపారాలు లాభిస్తాయి. ఉద్యోగులకు ఇంక్రిమెంట్లు.

కన్య: ఆర్థిక లావాదేవీలు సంతృప్తినిస్తాయి. ప్రముఖులతో పరిచయాలు. భూ వివాదాలు పరిష్కారం. సంఘంలో గౌరవం. వ్యాపారాలలో లాభాలు. ఉద్యోగులకు కొత్త హోదాలు.

తుల: వ్యవహారాలలో అవాంతరాలు. వ్యయప్రయాసలు. బంధువులతో తగాదాలు. ఆలోచనలు స్థిరంగా ఉండవు. వ్యాపారాలు, ఉద్యోగాలు నిరాశ కలిగించవచ్చు.

వృశ్చికం: అనుకోని ప్రయాణాలు. కొన్ని పనులు వాయిదా వేస్తారు. ఆర్థిక పరిస్థితి అంతగా అనుకూలించదు. వ్యాపారాలలో లాభాలు సామాన్యమే. ఉద్యోగులకు పనిభారం.

ధనుస్సు: నూతన వ్యక్తులు పరిచయం. శుభవార్తలు అందుకుంటారు. ఆర్థికాభివృద్ధి. ముఖ్య నిర్ణయాలు. కార్యజయం. ఆహ్వానాలు, గ్రీటింగ్‌లు అందుతాయి. వ్యాపార, ఉద్యోగాలలో కొత్త ఆశలు.

మకరం: రుణ ఒత్తిడులు తొలగుతాయి. ఆప్తుల సలహాలు స్వీకరిస్తారు. భూములు, వాహనాలు కొంటారు. ఆలయాలు సందర్శిస్తారు. వృత్తి, వ్యాపారాలలో అనుకూల పరిస్థితి.

కుంభం: వ్యవహారాలు ముందుకు సాగవు. ఆర్థిక ఇబ్బందులు. మిత్రులు, కుటుంబ సభ్యులతో మాటపట్టింపులు. ఆధ్యాత్మిక చింతన. వ్యాపారాలు, ఉద్యోగాలలో మార్పులు.

మీనం: వ్యయప్రయాసలు. బంధు వర్గంతో తగాదాలు. ఆలోచనలు స్థిరంగా ఉండవు. అనారోగ్యం. వృత్తి, వ్యాపారాలలో చికాకులు పెరుగుతాయి.

– సింహంభట్ల సుబ్బారావు

రైల్వే టైంటేబుల్

రైల్వే ఎంక్వైరీ టోల్‌ఫ్రీ నం:139

రైలు బండ్ల వేళల్లో పలు మార్పులు చోటుచేసుకున్నాయి.

(ఒంగోలు నుంచి గూడూరు వైపునకు - అప్‌లైన్)

రైలు నం.	రైలు పేరు	నుంచి	వరకు	రైలు బయలుదేరే సమయం
17644	సర్కార్	కాకినాడ	చెన్నై(రోజూ)	00.31
12604		హైదరాబాద్	చెన్నై(రోజూ)	00.49
17210	శేషాద్రి	కాకినాడ	బెంగళూరు(రోజూ)	01.06
12616	జీటీ	న్యూఢిల్లీ	చెన్నై(రోజూ)	01.23
12734	నారాయణాద్రి	సికింద్రాబాద్	తిరుపతి(రోజూ)	01.33
12764	పద్మావతి	సికింద్రాబాద్	తిరుపతి(బుధ,గురు మినహా)	02.36
12760	చార్మినార్	హైదరాబాద్	చెన్నై(రోజూ)	03.05
22871		భువనేశ్వర్	తిరుపతి(సోమ)	03.52
22879		భువనేశ్వర్	తిరుపతి(ఆది)	03.52
22869		విశాఖపట్నం	చెన్నై(మంగళ)	03.32
12830		భువనేశ్వర్	చెన్నై(శుక్ర)	03.32
12898		భువనేశ్వర్	పాండిచ్చేరి(బుధ)	03.32
12851		భిలాస్‌పూర్	చెన్నై(శుక్ర)	03.32
16032	అండమాన్	జమ్మూతావి	చెన్నై(సోమ,మంగళ,శుక్ర)	04.42
16094	లక్నో	లక్నో	చెన్నై(బుధ,శని)	04.42
15120		వారణాశి	రామేశ్వరం(మంగళ)	04.53
16360		పాట్నా	ఎర్నాకుళం(గురు)	04.53
12710	సింహపురి	సికింద్రాబాద్	గూడూరు(రోజూ)	06.32
12711	పినాకినీ	విజయవాడ	చెన్నై(రోజూ)	08.04
12577		దర్భంగ	బెంగళూరు(గురు)	09.19
12296	సంఘమిత్ర	పాట్నా	బెంగళూరు(రోజూ)	08.14
22612		న్యూజల్పాయ్‌గురి	చెన్నై(ఆది)	09.29
12670		చాప్రా	చెన్నై(బుధ,శుక్ర)	09.19
22859		పూరి	చెన్నై(సోమ)	09.29
15906		దిబ్రూగర్ టౌన్	కన్యాకుమారి(మంగళ)	09.29
17479		పూరి	తిరుపతి(ఆది,బుధ మినహా)	10.45
17481		భిలాస్‌పూర్	తిరుపతి(బుధ, ఆది)	10.45
12655	నవజీవన్	అహ్మదాబాద్	చెన్నై(రోజూ)	10.57
22614		హల్దియా	చెన్నై(ఆది)	11.42
22825		షాలీమార్	చెన్నై(బుధ)	11.42
22605		పురూలియా	విల్లుపురం(మంగళ)	11.42
22851		సత్రాగర్	మంగళూర్(శుక్ర)	12.54
15930		దిబ్రూగర్‌టౌన్	చెన్నై(బుధ)	14.09
15630		గౌహతి	చెన్నై(ఆది)	14.09
12665		హౌరా	కన్యాకుమారి(మంగళ)	14.09
12663	తిరుచ్చి	హౌరా	తిరుచ్చి(సోమ,శుక్ర)	14.09
12389		గయ	చెన్నై ఎగ్మూర్(సోమ)	14.44
17406	కృష్ణా	అదిలాబాద్	తిరుపతి(రోజూ)	15.48
12612	గరీబ్‌రథ్	హజరత్ నిజాముద్దీన్	చెన్నై(మంగళ)	16.19
12078	జనశతాబ్ది(వయా గుంటూరు)	విజయవాడ	చెన్నై(మంగళ మినహా)	18.05
12889		టాటా	యశ్వంత్‌పూర్(శని)	17.34
12511	రప్తీసాగర్	గరఖ్‌పూర్	తిరువనంతపురం (సోమ,శుక్ర,శని)	18.04
12521		బరోని	ఎర్నాకుళం(బుధ)	18.04
22645	అహల్యనగర్	ఇండోర్	తిరువనంతపురం(మంగళ)	18.04
22647		కోర్బా	తిరువనంతపురం(గురు,ఆది)	18.04
12863	యశ్వంత్‌పూర్	హౌరా	యశ్వంత్‌పూర్(రోజూ)	18.57
22851		సత్రాగర్	మంగళూర్(శుక్ర)	12.54
17230	శబరి	హైదరాబాద్	కోచ్చివేళి(రోజూ)	19.59
22606		విల్లుపురం	పురూలియా(శని)	21.05
13351	బొకారో	ధన్‌బాద్	అలెప్పీ(రోజూ)	19.30
16318		జమ్మూతావి	కన్యాకుమారి(బుధ)	21.13
12839	మెయిల్	హౌరా	చెన్నై(రోజూ)	22.46
12660	గురుదేవ్	షాలీమార్	నాగర్‌కోయిల్(గురు)	22.57
17488	తిరుమల	విశాఖపట్నం	తిరుపతి(రోజూ)	23.22
15902		దిబ్రూగర్‌టౌన్	యశ్వంత్‌పూర్(ఆది)	23.40
17402		నర్సాపూర్	తిరుపతి(రోజూ)	23.33
22801		విశాఖపట్నం	చెన్నై(శని)	04.00
16863		భక్తి కోటి	మన్నార్‌గుడి(శుక్ర)	04.30

ప్యాసింజర్‌లు

రైలు నం.	రైలు పేరు	నుంచి	వరకు	రైలు బయలుదేరే సమయం
57330	ప్యాసింజర్	గుంటూరు	తిరుపతి(రోజూ)	05.42
67298	ప్యాసింజర్	విజయవాడ	ఒంగోలు(రోజూ)	9.10 (ఒంగోలు వస్తుంది)
67280	ప్యాసింజర్	ఒంగోలు	గూడూరు(రోజూ)	09.40
67263	ప్యాసింజర్	విజయవాడ	ఒంగోలు(రోజూ)	11.40(ఒంగోలు వస్తుంది)
67256	ప్యాసింజర్	తెనాలి	ఒంగోలు(రోజూ)	14.00(ఒంగోలు వస్తుంది)
57242	ప్యాసింజర్	విజయవాడ	బిట్రగుంట(రోజూ)	18.50
57258	ప్యాసింజర్	కాకినాడ	తిరుపతి(రోజూ)	19.10
57278	ప్యాసింజర్	విజయవాడ	బిట్రగుంట(రోజూ)	21.40

రైల్వే టైంటేబుల్

రైల్వే ఎంక్వైరీ టోల్‌ఫ్రీ నం:139

రైలు బండ్ల వేళల్లో పలు మార్పులు చోటుచేసుకున్నాయి.

(మార్కాపురం రోడ్డు నుంచి గుంతకల్లు వైపునకు)

నంబర్	సర్వీసు పేరు	రాక	పోక
56504	విజయవాడ- యశ్వంతపూర్	01.09	01.10
57326	గుంటూరు – కాచిగూడ	08.24	08.25
57311	తెనాలి – మార్కాపురం రోడ్	09.45	10.05
56501	విజయవాడ – హుబ్లీ (డైలీ)	11.52	11.53
57328	గుంటూరు – డోన్	15.31	15.32
17211	మచిలీపట్నం –యశ్వంతపూర్ (సోమ, బుధ, శుక్ర)	20.19	20.20
22883	పూరి –యశ్వంతపూర్ (గరీబ్‌రథ్, శని)	08.57	08.58
57306	గుంటూరు – సికింద్రాబాద్	20.53	20.54
17225	విజయవాడ – హుబ్లీ (డైలీ)	23.19	23.20
18047	హౌరా – వాస్కోడిగామా (అమరావతి) మంగళ, బుధ, శుక్ర, శని	22.19	22.20
18463	భువనేశ్వర్ – బెంగళూరు (ప్రశాంతి)	22.54	22.55
22831	హౌరా– పుట్టపర్తి (గురువారం)	14.20	14.21
17215	విజయవాడ – ధర్మవరం (మంగళ, గురు, శని)	2.31	2.32

బుల్లితెర

www.sakshi.com

SAKSHI TV


ఉ. 07.00 గంటల నుండి ప్రతి గంటకు సాక్షి న్యూస్ బులెటిన్

ఉ.06.30 గుడ్ మార్నింగ్
ఉ.07.30 కేఎస్ఆర్ లైవ్ షో
ఉ.08.30 న్యూస్ ఫీచర్
ఉ.09.00 రీజనల్ న్యూస్
ఉ.09.30 మ్యాగజీన్ స్టోరీ
ఉ.10.00 సాక్షి న్యూస్
ఉ.10.30 న్యూస్ ఫీచర్
మ.02.30 న్యూస్ ఫీచర్
సా.04.30 మార్గం
సా.05.00 స్పీడ్ న్యూస్
సా.05.30 ఉర్దూ న్యూస్
రా.07.30 పొలిటికల్ కారిడార్
రా.08.00 ఫోర్త్ ఎస్టేట్
రా.09.00 న్యూస్ 360
రా.09.30 మ్యాగజీన్ స్టోరీ
రా.10.30 స్క్రీన్ ప్లే
రా.11.30 న్యూస్ ఫీచర్

టీవీలో ఈరోజు సినిమాలు



జెమిని మూవీస్
ఉ.09.30 యువత
మ.12.00 లక్ష్మీకళ్యాణం
మ.03.00 స్వయంకృషి
సా.06.00 నిన్నే ప్రేమిస్తా
రా.09.00 కుబేరులు




మూవీస్ నౌ
ఉ.08.55 ఫైనల్ డెస్టినేషన్ 3
ఉ.10.45 ద అవెంజర్స్
మ.03.40 ఎంటర్ ద డ్రాగన్
సా.05.25 రాత్ ఆఫ్ ద టైటన్స్
రా.09.00 స్నేక్స్ ఆన్ ఏ ప్లేన్



హెచ్‌బీవో
ఉ.07.54 రాక్ ఆఫ్ ఏజెస్
ఉ.11.52 300
సా.04.08 కుంగ్‌ఫు పాండా 2
సా.05.46 వార్ డాగ్స్
రా.07.44 ద డిక్టేటర్



స్టార్ మూవీస్
ఉ.06.27 చైనీస్ జోడియాక్
ఉ.08.45 బేబీస్ డే ఔట్
సా.05.56 స్పైడర్ మ్యాన్ 3
రా.09.00 టామ్ యమ్ గూంగ్ 2
రా.11.11 ద డే ఆఫ్టర్ టుమారో



మా మూవీస్
ఉ.09.00 ఆహా
మ.12.00 పెళ్లిసందడి
మ.03.00 గౌరవం
సా.06.00 చూడాలనివుంది
రా.09.00 రంగం




జీ సినిమా
ఉ.04.45 మౌసమ్
ఉ.07.54 మస్తీ ఎక్స్‌ప్రెస్
మ.12.02 ఎన్‌కౌంటర్ శంకర్
మ.02.45 బర్సాత్
సా.05.43 వెల్కమ్

ప్రకాశం వాతావరణం

గరిష్టం : 33.1° | కనిష్టం : 22.0°



నేడు : గాలులు వీయవచ్చు. ఆకాశం పాక్షికంగా మేఘావృతమై ఉంటుంది. ఉదయం వేడిగా ఉంటుంది. గరిష్టం 32 డిగ్రీలు, కనిష్టం 22 డిగ్రీలు.




రేపు : స్వల్పంగా చలి గాలులు వీయవచ్చు. ఆకాశం మేఘావృతమై ఉంటుంది. ఉదయం వేడిగా ఉంటుంది. గరిష్టం 31 డిగ్రీలు, కనిష్టం 21 డిగ్రీలు.



గురువారం : స్వల్పంగా చలిగాలులు వీయవచ్చు. ఆకాశం పాక్షికంగా మేఘావృతమై ఉంటుంది. గరిష్టం 31 డిగ్రీలు, కనిష్టం 20 డిగ్రీలు.

తిరుమల సమాచారం



తిరుమలలో సోమవారం భక్తుల రద్దీ మోస్తరుగా ఉంది. దర్శనం కోసం భక్తులు వేచి ఉండే వైకుంఠం క్యూ కాంప్లెక్స్‌లో 19 కంపార్ట్‌మెంట్లు నిండాయి.

సాయంత్రం 6 గంటలకు అందిన సమాచారం :

గదుల వివరాలు:

ఉచిత గదులు	–	ఖాళీ లేవు
రూ.50 గదులు	–	ఖాళీ లేవు
రూ.100 గదులు	–	ఖాళీ లేవు
రూ.500 గదులు	–	ఖాళీ లేవు

సేవలు

సహస్ర దీపాలంకరణ	–	ఖాళీ లేవు
వసంతోత్సవం	–	ఖాళీ లేవు
ఆర్జిత బ్రహ్మోత్సవం	–	ఖాళీ లేవు

మంగళవారం ప్రత్యేక సేవ : అష్టదళపాదపద్మారాధన

రిపోర్టర్ల ఫోన్ నెంబర్లు : ఒంగోలు - శ్రీనివాసరావు : 9705347541 ; ఒంగోలు టౌన్ - కిషోర్ : 9705347546 ; ఒంగోలు క్రైం - మాల్యాద్రి : 9951760678 ; ఒంగోలు సెంట్రల్ - సువర్ణరాజు : 9063790999 ; ఒంగోలు టూటౌన్ - ఏడుకొండలు : 9618874024 ; ఒంగోలు అర్బన్ - రామకృష్ణ : 8520084565 ; ఒంగోలు కల్చరల్ - ఎంవీఎస్ శాస్త్రి : 9948409528; ఒంగోలు రూరల్ - కరుణాకర్ : 9959590335 ; కొత్తపట్నం - వెంకట్రావు : 9963873908



ఉప్పొంగిన ఉత్సాహం..

- ఆనందోత్సాహాలతో నూతన సంవత్సరానికి స్వాగతం..
- చర్చిలలో ప్రత్యేక ఆరాధనలు
- లాయరుపేట సాయి మందిరంలో బాబాకు శేజ్ హారతి
- శ్రీగిరిలో సువర్ణ అష్టదళ పద్మపాదారాధన

ఒంగోలు కల్చరల్:

నూతన సంవత్సర వేడుకలను ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. యువత బైకు సవారీలతో హోరెత్తించారు. బాణసంచా కాల్చి నూతన సంవత్సరాన్ని ఆహ్వానించారు. నగరంలోని ప్రార్థనా మందిరాల్లో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. స్థానిక లాయరుపేట షిర్డీ సాయిబాబా మందిరంలో బాబాకు ప్రత్యేకంగా శేజ్ హారతి ఇచ్చారు. పెద్దసంఖ్యలో భక్తులు బాబాను దర్శించేందుకు విచ్చేసారు. శ్రీగిరి వెంకటేశ్వరస్వామి ఆలయంలో ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త ఆలూరు వెంకటరమణారావు ఆధ్వర్యంలో శ్రీవారికి ప్రత్యేక పూజలు, సహస్ర నామార్చన, సువర్ణ అష్టదళ పద్మపాదారాధన జరిగాయి. ఆలూరు జ్వాలా రామారావు, సీవీ రామకృష్ణారావు పర్యవేక్షించారు. బీఎంసీ కమిటీ ఆధ్వర్యంలో వెంకటేశ్వరస్వామికి ప్రత్యేక పూజలు జరిగాయి. టీటీడయ అన్నమాచార్య ప్రాజక్ట్ కళాకారులు ఆలపించిన భక్తి గీతాలు భక్తులను ఆకట్టుకున్నాయి. ప్రసన్న వెంకటేశ్వరస్వామి ఆలయం, రాజరాజేశ్వర స్వామి ఆలయం, సంతపేట సాయి మందిరం, గాయత్రి అమ్మ వారి ఆలయం , కేశవస్వామిపేట వీరాంజనేయస్వామి ఆలయం, పంచముఖాంజనేయస్వామి ఆలయంతోపాటు పలు ఆలయాలు, మందిరాలకు భక్తులు పెద్దసంఖ్యలో పోటెత్తారు. జేఎంబీ చర్చిలో ఎదుర్కోలు ఆరాధనలో విశ్వాసులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు. సంఘకాపరి డీజే జాన్ అగస్టిన్ నూతన సంవత్సర సందేశం ఇచ్చారు. స్టాండింగ్ కమిటీ ప్రతినిధులు బి. పీటర్, సెక్రటరీ వి. జయకుమారి, సభ్యులు పర్యవేక్షించారు. సోమవారం ఉదయం 5 గంటలకు స్థానిక జువెట్ ప్రార్థనల కొండపై ప్రత్యేక ఆరాధనా కార్యక్రమాలు జరిగాయి. సీఎంబీ చర్చి పాస్టర్ బి. యాకోబ్ పాత సంవత్సరానికి వీడ్కోలు పలుకుతూ సందేశం ఇచ్చారు. కమిటీ సెక్రటరీ లెఫ్టినెంట్ కె రవికుమార్ నూతన సంవత్సరాన్ని ఆహ్వానిస్తూ ప్రసంగించారు. కేక్ కోసి అందరికీ శుభాకాంక్షలు తెలిపారు. నగరంలోని పలు ప్రార్థనా మందిరాల్లో ప్రత్యేక ఆరాధనలు జరిగాయి. ఆలయాల్లో నూతన సంవత్సర వేడుకలకు ప్రత్యేక ఏర్పాట్లు చేయరాదని దేవాదాయ శాఖ కమీషనర్, హిందూ ధర్మపరిరక్షణ ట్రస్ట్ కార్యదర్శి ఉత్తర్వులు జారీ చేయడంతో కొంత నిరుత్సాహం చోటుచేసుకుంది.

ఒంగోలు: రాష్ట్ర అటవీ శాఖ మంత్రి శిద్దా రాఘవరావును పలువురు అధికారులు, పార్టీ నాయకులు కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా శిద్దా రాఘవరావు, ఆయన సతీమణిని సత్కరించారు. టీడీపీ జిల్లా అధ్యక్షుడు, ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్‌రావు ఇంటి వద్ద కూడా పలువురు హాజరై కేక్‌లు కట్ చేయించారు. అనంతర, డైరీలు, క్యాలెండర్లు ఆవిష్కరించారు. దామచర్లను కొండపి ఎమ్మెల్యే బాల వీరాంజనేయస్వామి, కందుకూరు ఇన్‌చార్జి కందుల నారాయణరెడ్డి, సంతనూతలపాడు ఇన్‌చార్జి బీఎన్ విజయ్‌కుమార్, డెయిరీ చైర్మన్ చల్లా శ్రీనివాసరావు కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఎమ్మెల్సీలు మాగుంట శ్రీనివాసులరెడ్డి, కరణం బలరామకృష్ణమూర్తి కార్యాలయాల వద్ద కూడా సందడి కొనసాగింది. ఎమ్మెల్సీ కరణం బలరాం ఇంటికి మంత్రులు శిద్దారాఘవరావు , ఆయన కుమారుడు శిద్దా సుధీర్‌లు చేరుకుని కరణం బలరామకృష్ణమూర్తి, కరణం వెంకటేష్‌లకు శుభాకాంక్షలు తెలిపారు.

ఒంగోలు: జిల్లా పరిషత్ చైర్మన్, జిల్లా విద్యాశాఖాధికారి వీఎస్ సుబ్బారావును పలు ఉపాధ్యాయ సంఘాల నాయకులు కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. స్కూల్ అసిస్టెంట్స్ అసోసియేషన్ రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి జీఎస్ఆర్ సాయి, జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు రమణకుమార్, చింతల సుబ్బారావు, నారాయణరావు, క్రిష్ణయ్య, వాసుదేవమూర్తి, కోటేశ్వరరావు, శేషగిరి, రవికాంత్ పాల్గొన్నారు. జిల్లా పరిషత్ చైర్మన్‌ను ఏపీ ఫిజికల్ ఎడ్యుకేషన్ టీచర్స్ అసోసియేషన్ నాయకులు కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. సంఘం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు బాలిశెట్టి శ్రీనివాసరావు, నత్తల కృష్ణ, జాయింట్ సెక్రటరీ కరిముల్లాఖాన్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు. బహుజన టీచర్స్ అసోసియేషన్ డైరీని డీఈఓ ఆవిష్కరించారు. ఏపీటీఎఫ్ డైరీని జిల్లా పరిషత్ చైర్మన్ ఈదర హరిబాబు ఆవిష్కరించారు. స్టేట్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా రీజనల్ మేనేజర్ వి.కృష్ణమోహన్‌ను చీఫ్ మేనేజర్ ఎ.శ్రీనివాసరావు, సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు. ఆర్ఎంను కలిసిన వారిలో జానకిరామయ్య ఉన్నారు. స్థానిక ప్రభుత్వ బదిరుల పాఠశాలలో నూతన సంవత్సర సంబరాలను 43వ డివిజ వైఎస్సార్ సీపీ నాయకులు జరిపారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథి న్ఆర్ఐ కండే వెంకటేశ్వర్లు యాదవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు భోజనాలు ఏర్పాటుచేశారు. కార్యక్రమంలో 43వ డివిజన్ అధ్యక్షులు కండే రమణయ్య యాదవ్, ఢాకా అంజిరెడ్డి, కొండలు, లక్ష్మణ్, సురేష్, గంగా హేమకుమార్ తదితరులు పాల్గొన్నారు.


నూతన సంవత్సర కేక్ కట్ చేస్తున్న ఎంపీ వైవీ సుబ్బారెడ్డి


ఎంపీ వైవీనీ సన్మానిస్తున్న మేడగం రామకృష్ణారెడ్డి


బాలినేనిని గజమాలతో సత్కరిస్తున్న నేతలు


బాలినేనిని సత్కరిస్తున్న నేతలు


మంత్రి శిద్దా రాఘవరావు దంపతులను సన్మానిస్తున్న నేతలు


మాగుంట కార్యాలయంలో నూతన సంవత్సర వేడుకలు

భారీగా తరలివచ్చిన వైఎస్సార్ సీపీ శ్రేణులు

ఒంగోలు: నూతన సంవత్సర వేడుకల్లో భాగంగా ఒంగోలు ఎంపీ వైవీ సుబ్బారెడ్డి, మాజీ మంత్రి, వైఎస్సార్ సీపీ ఒంగోలు పార్లమెంట్ అధ్యక్షుడు బాలినేని శ్రీనివాసరెడ్డిల నివాస గృహాల వద్ద సోమవారం పెద్ద ఎత్తున సందడి నెలకొంది. పార్టీ నాయకులు, కార్యకర్తలు, అధికారులు, ఉద్యోగ, ప్రజా సంఘాల నాయకులు శుభాకాంక్షలు తెలిపారు. వీఐపీరోడ్డు హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంకు వద్ద ఏర్పాటుచేసిన అంధుల పాట కచేరి అలరించింది. బాలినేని శ్రీనివాసరెడ్డి ఇంటివద్ద మడనూరు కోలాట బృందం ప్రదర్శన ఆకట్టుకుంది. ఈ సందర్భంగా గజమాలతో ఒంగోలు ఎంపీ వైవీ సుబ్బారెడ్డి, బాలినేని శ్రీనివాసరెడ్డి ఆయన సతీమణి శచీదేవిని సత్కరించారు. కార్యక్రమాల్లో వాణిజ్యవిభాగం రాష్ట్ర అధ్యక్షుడు కుప్పం ప్రసాద్, ప్రచార విభాగం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ డీఎస్ క్రాంతికుమార్, మహిళా విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పురిణి ప్రభావతి, రాష్ట్ర కార్యదర్శి కేవీ రమణారెడ్డి, చుండూరి రవి, రాష్ట్ర సంయుక్త కార్యదర్శులు దూళిపూడి ప్రసాద్‌నాయుడు, దేవరపల్లి అంజిరెడ్డి, రాష్ట్ర రైతు విభాగం ప్రధాన కార్యదర్శి అన్నెం వెంకట రామిరెడ్డి, ఎస్కే సుభాని, గోలి తిరుపతిరావు, బడుగు కోటేశ్వరరావు, యనమల నాగరాజు, కటారి ప్రసాద్, ఒంగోలు డేవిడ్, కార్యదర్శి ఎంవీ విశ్వేశ్వరరావు, షేక్ ఇంతియాజ్‌బ ంష్, కొమ్ముసామేలు, మాలే విజయశంకరరెడ్డి, పోకల అనూరాధ, ఎస్. రవణమ్మ, కావూరి సుశీల, సింగరాజు వెంకట్రావు, కఠారి శంకర్, గంగాడ సుజాత, జజ్జర ఆనందరావు, వేమూరి సూర్యనారాయణ, మారెడ్డి సుబ్బారెడ్డి, ఓబుల్‌రెడ్డి, కేవీ ప్రసాద్, సయ్యద్ జలీల్, రేలా అమర్నాథ్‌రెడ్డి, ఎం.రామకృష్ణారెడ్డి, చిన్నపురెడ్డి అశోక్‌రెడ్డి, వల్లెపు మురళి, గోవర్ధన్‌రెడ్డి, కాకుమాను సునీల్, పీవీ రెడ్డి, పమ్మి శేషిరెడ్డి, యశ్వంత్‌వర్మ, పల్లా అనూరాధ, ఏల్చూరి అనంతలక్ష్మి, వై.వెంకటేశ్వరరావు, పులుగు అక్కిరెడ్డి, కొత్తపట్నం మాజీ జెడ్పీటీసీ లంకపోతు అంజిరెడ్డి, మండల ఉపాధ్యక్షుడు ఆళ్ల రవీంద్రారెడ్డి, వీఆర్‌సీరెడ్డి, మాజీ కౌన్సెలర్లు మిరియాల కృష్ణ, మిరియాల నీరజ, వర్దు శేషయ్య, చింతపల్లి గోపి, శాండిల్య, తాళ్లూరు జెడ్పీటీసీ మారం వెంకారెడ్డి, పటాపంజుల అశోక్, గోపిరెడ్డిగోపాల్‌రెడ్డి, కండే రమణయ్య యాదవ్, సువర్ణ, తోటపల్లి సోమశేఖర్, హిమాంసా, శామంతుల రవికుమార్‌రెడ్డి, డాక్టర్ అశోక్ రెడ్డి, అట్లా చినవెంకటరెడ్డి, వైఎస్సార్‌టీఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు కేశవరపు జాలిరెడ్డి, జి.వెంకటేశ్వరరెడ్డి, జి.చంద్రశేఖర్, పాలెం నాగేశ్వరరావు, బీఎఅండ్‌కేఆర్ కాలేజీ సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ బూచి కోటిరెడ్డి, ఆర్టీసీ రిటైర్డ్ నాయకులు కోటిరెడ్డి, వెంకట్రామిరెడ్డి, ఏపీ ఎన్‌జీఓ సంఘం జిల్లా అధ్యక్షులు బండి శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శి శరత్‌బాబు, ఆర్‌సీహెచ్ కృష్ణారెడ్డి, సయ్యద్ నాసర్ మస్తాన్‌వలి, బొట్ల రామారావు, ఎన్.రమణారెడ్డి పాల్గొన్నారు. స్థానిక అంకమ్మపాలెం ఏనుగుచెట్లు వద్ద పార్టీ నాయకులు ఏర్పాటు చేసిన కేక్‌ను బాలినేని కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో పామర్తి అనీల్, కుట్టుబోయిన శివ, కాశి, తాండ్ర విజయ్, కుట్టుబోయిన అజయ్, తాండ్ర కళ్యాణ్, జి.వెంకటేష్, జి.అభినయ్, ఓ.సాయి పాల్గొన్నారు.




బాబా ఆలయంలో పూజల్లో పాల్గొన్న భక్తులు..

రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమంటూ వేదికలపై ప్రకటనలు చేస్తున్న పాలకులకు పశ్చిమ ప్రాంతంలో నెలకొన్న నీటి సమస్య మింగుడుపడకుండా ఉంది. గత మూడేళ్లుగా తిండిగింజలు పండక అన్నదాతలు అల్లాడుతున్నారు. పసుగ్రాసానికి సైతం కరువొచ్చి పశువులను కబేళాలకు తెగనమ్మాల్సి పరిస్థితులు పల్లెల్లో ఏర్పాడ్డాయి. సాగర్‌డ్యాంలో నీరున్నా సాగుకు ఇవ్వలేమని అధికారులు చెప్తున్నారు. మరోపక్క ప్రజాప్రతినిధులు ఆరుతడి పంటలకు నీరిస్తామని చెప్తున్నా అవిరాక పంటలు సైతం ఎండిపోతున్నాయి. గతంలో డ్యాంలో నీరు ఇప్పటికన్నా తక్కువగా ఉన్నప్పుడు వైఎస్ రాజశేఖరరెడ్డి ఎలా ఇవ్వగలిగాడని, ఇప్పుడెందుకు సాధ్యపడదని రైతులు ప్రశ్నిస్తున్నారు. రైతులపై ప్రభుత్వానికి ఉన్న ప్రేమను సాగర్ నీరిచ్చి నిరూపించుకోవాలని కోరుతున్నారు. దర్శి నియోజకవర్గానికి వస్తున్న సీఎం చంద్రబాబు పర్యటనతోనైనా తమ సమస్యకు పరిష్కారం లభిస్తుందన్న ఆశతో ఎదురుచూస్తున్నారు.

నీరిచ్చి నిరూపించుకోండి!

- సీఎంకు రైతుల ఆవేదన
- కళతప్పుతున్న గ్రామాలు
- మూడేళ్లుగా లేని వరిసాగు
- వలస బాట పట్టిన పల్లెలు


సాగర్ ఆయకట్టులో ఎండిపోయిన కంది


కాలువ పక్కన వట్టిపోయిన కంది

తాళ్లూరు: సాగర్ ఆయకట్టు పరధిలో వరి సాగుకు నీరిచ్చి ప్రజలను ఆదుకోవాలని సీఎం చంద్రబాబు నాయుడుకి దర్శి నియోజక వర్గ ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు. ఆయకట్టు పరధిలో రైతులు గత మూడేళ్లుగా వరి సాగుకు నీరు రాక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఒంగోలు బ్రాంచి కెనాల్ (ఓబీసీ) దర్శి మీదుగా వెళుతుండటంతో నీటి సమస్య ఉండదన్న ధైర్యంతో దర్శి కేంద్రంగా అనేక కుటుంబాలు వలసలు వచ్చి నూతన గ్రామాలుగా ఏర్పడ్డాయి. గతంలో 1.60 లక్షల ఎకరాల సాగుతో పాడి పంటలు సంవృద్ధిగా ఉన్నాయి. వ్యవసాయంపై ఆధారపడిన ఎరువులు దుకాణాలు, ట్రాన్స్‌ఫోర్ట్ ఇతర అనుబంధ రంగాల మంచి పురోగతిని సాధించాయి. అనేక మందికి ఉపాధి దొరికింది. అయితే రాష్ట్రం విడిపోవటం, సాగర్ జలాలు గత మూడేళ్లుగా రాక పోవటంతో పల్లెల ప్రగతి పురోగమనం పట్టింది. కనిగిరి, పామూరు, మర్రిపూడిలతో పాటు ఇతర ప్రాంతాల నుంచి వలస వచ్చిన పలు కుటుంబాలు దర్శి ప్రాంతంలో స్థిరపడిపోయాయి. అయితే నేడు మరలా తమ గ్రామాలకు వలసి వెళ్లే పరిస్థితులు నెలకొన్నాయని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

ఉల్లగల్లు పంచాయతీ లక్ష్మీనగర్, దర్శి పంచాయతీ కొత్తరెడ్డిపాలెం, తిమ్మాయపాలెం, పులిపాడు తండా, రెడ్డి నగర్, మోటుపల్లి తండా, రెడ్డిసాగర్ వంటి అనేక గ్రామాల్లో మళ్లీ వలసలు పోయే పరిస్థితులు ఏర్పడ్డాయి. ఈ సంవత్సరం కూడా వరికి సాగర్ నీరు రాక పోవటంతో తమ పరిస్థితి దారుణమని, వలస వెళ్లాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

ఆరుతడి పంటలకు ఇచ్చినా నిరుపయోగమే.....

ఆరుతడి పంటకు మాత్రమే అంటూ నీరు ఇవ్వటంతో కంది పంట ఎండుదశకు చేరాక నీరిచ్చినా ప్రయోజనం లేని పరిస్థితి. పంట కాపు, పూత రాకుండా అనేక చోట్ల వట్టిపోవటంతో రైతన్నలు ఆశలు వదులు కున్నారు. దాదాపు 40 వేల ఎకరాల్లో కంది రైతులు పూర్తిగా నష్టపోయారు.

తీవ్ర నీటి ఎద్దడిలో గ్రామాలు....

2017వ సంవత్సరం సాధారణ వర్ష పాతం 839.2 మి.మీలు నమోదు కావాల్సి ఉండగా 610.4 మి.మీలు మాత్రమే నమోదైంది. గత మూడు నెలల నుంచి వర్షపాతం నమోదు కాలేదు. దీంతో దర్శి నియోజక వర్గంలోని పలు గ్రామాల్లో భూ గర్భజలాలు పూర్తిగా అడుగంటాయి. బోర్లలో సైతం నీరు రాక పోవటంతో గ్రామాల్లో నీటి ఎద్దడితో పాటు పశుగ్రాసం సైతం పూర్తిగా ఎండిపోతున్నది. దీంతో పొలాల్లో పశువులకు గొంతు తడుపుకోవడానికి కూడా నీరుదొరకక ఇబ్బందులు పడుతున్నారు.

నీరున్నా ఇవ్వటానికి కేమి ఇబ్బంది



సంవృద్ధిగా సాగర్‌లో నీరు వచ్చిన సమయంలో కూడా ఇవ్వలేని ప్రభుత్వం ఎందుకు? ప్రజల కష్ట, సుఖాలను గమనించకుండా సింగపూర్ అంటూ రాజధాని అంటూ కాలక్షేపం చేస్తే రైతుల పరిస్థితి ఎమిటి.

– *గురువారెడ్డి*, దర్శి

నీరు ఇవ్వకపోతే వలసలు తప్పవు



వరి పంటకు నీరు ఇవ్వకపోతే ఇప్పటికే 40 కుటుంబాలు వలస వెళ్లాయి. నేను కూడా ఇతర ప్రాంతాలకు వస్త్ర వ్యాపారానికి వెళ్లి వస్తాను. నీరు ఇవ్వక పోతే మిగిలి వారు కూడా ఇతర ప్రాంతాలకు వెళ్లాల్సిన పరిస్థితి ఉంది. ఇప్పటికే బోసి పోయిన ఇళ్లతో గ్రామం కళ తప్పింది.

– *వెంకటనారాయణ*, లక్ష్మీనగర్

ఇంతకన్నా తక్కవ నీరున్నప్పుడు ఇచ్చారు



మా గ్రామంలోని రైతులు సాగర్‌కాలువను నమ్ముకొని వచ్చాం. రెండేళ్ల నుంచి వరికి నీరు ఇవ్వలేదు. ఈ సంవత్సరం ఆరుతడి పంటలకు ఇస్తామంటున్నారు. అవి కూడా సక్రమంగా సమయానికి ఇవ్వలేదు. ఇంతకన్నా తక్కువ నీరు ఉన్నప్పుడు వైఎస్ రాజశేఖర్‌రెడ్డి వరి పంటకు నీరు ఇచ్చారు. ప్రస్తుతం ఆరుతడి పంటలకు సక్రమంగా నీరు ఇవ్వలేని పరిస్థితి ఉంది.

– *జక్కం తిరుపతిరెడ్డి*, లక్ష్మీనగర్

విద్యాశాఖ అధికారులకు కాంట్రాక్టు లెక్చరర్ల శుభాకాంక్షలు


ఆర్ఐఓ మనోహర్‌బాబును కలిసి శుభాకాంక్షలు తెలియజేస్తున్న కాంట్రాక్టు లెక్చరర్ల సంఘం నాయకులు

ఒంగోలు: ఇంటర్ విద్య ఆర్‌జేడీ వై.పరంధామయ్య, జిల్లా ఆర్ఐఓ పి.మనోహర్‌బాబు, నెల్లూరు జిల్లా ఆర్ఐవో ఎన్.బాబూ జాకబ్‌లను సోమవారం ప్రభుత్వ జూనియర్ కాలేజీల కాంట్రాక్టు లెక్చరర్ల సంఘం ప్రకాశం జిల్లా అధ్యక్షుడు కుమ్మరకుంట సురేష్ , నెల్లూరు జిల్లా అధ్యక్షుడు కల్లూరి శ్రీనివాసులు, బీవీ కాశీరత్నం, యరమాల సుదర్శన్, పిల్లి సుబ్బారెడ్డి తదితరులు కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ ఇంటర్ విద్యకు సంబంధించి జనవరి, ఫిబ్రవరి నెలలే కీలకమని సూచించారు. ఒక వైపు జన్మభూమి– మావూరు, మరో వైపు ప్రీపబ్లిక్ పరీక్షలు, అనంతరం నైతికత–మానవీయ విలువలు, పర్యావరణ విద్య వంటి పరీక్షల నిర్వహణ సమర్థంగా నిర్వహించడంలో కాంట్రాక్టు అధ్యాపకులు గణనీయ పాత్రపోషించాలని సూచించారు.

భూ పంపిణీకి ప్రభుత్వం మంగళం

- నాలుగేళ్లుగా పేదల ఎదురుచూపులు
- టీడీపీ హయాంలో అసైన్‌మెంట్ కమిటీలు రద్దు
- ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చూడని ప్రభుత్వం

మార్కాపురం: తెలుగుదేశం ప్రభుత్వం ఏర్పడి నాలుగేళ్లు అవుతున్నా భూ పంపిణీకి ఎటువంటి చర్యలు తీసుకుంటున్నట్లు కనిపించటం లేదు. చంద్రబాబు నేతృత్వంలో ఏర్పడిన ప్రభుత్వం గతంలో ఉన్న సంప్రదాయాలను పక్కన పెట్టి ఎమ్మెల్యేల ఆధ్వర్యంలో నిర్వహించే అసైన్‌మెంట్ కమిటీలను రద్దు చేసింది. రాష్ట్రంలో అధిక సంఖ్యలో వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యేలు ఉన్నందున వారి అధ్యక్షతన భూ పంపిణీ జరగకూడదనే ఆలోచనతో ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం పేదలకు శాపంగా మారింది. అసైన్‌మెంట్ కమిటీలు రద్దు చేసినప్పటికీ ప్రత్యామ్నాయ మార్గాలు ప్రభుత్వం చూపకపోవటంతో నాలుగేళ్లుగా కార్యక్రమం నిలిచిపోయింది. ప్రభుత్వ ఆదేశాలు లేకపోవటంతో ఆర్డీఓలు, తహశీల్దార్లు అర్హులైన పేదలకు భూ పంపిణీ చేయలేకపోతున్నారు. మార్కాపురం డివిజన్‌లో వేలాది ఎకరాల భూములు ఉన్నప్పటికీ కబ్జాలు, ఆక్రమణల పాలవుతున్నప్పటికీ అధికారులు చూసీ చూడనట్లు వ్యవహరిస్తున్నారు. ముఖ్యంగా అధికార పార్టీ నాయకులు ప్రభుత్వ స్థలాన్ని కబ్జా చేస్తున్నారు. మార్కాపురం మండలంలోని గోగులదిన్నె, కందివారిపల్లె, తదితర గ్రామాల పరిధిలోని ప్రభుత్వ భూమిని ఆక్రమించుకుంటున్నా అదేమని అడిగే నాథుడు లేడు. డివిజన్‌లోని అనేక గ్రామాల్లో భూమి లేని నిరుపేదలు వేల సంఖ్యలో ఉన్నప్పటికీ, అసైన్‌మెంట్ కమిటీ ద్వారా భూములు ఇస్తారని, వాటికి పట్టాలు ఇస్తారని ఎదురు చూస్తున్న సాగుదారులు నిరాశకు గురవుతున్నారు. ప్రభుత్వం భూ పంపిణీ ఎప్పుడు చేస్తుందో కూడా తెలియని పరిస్థితి ఏర్పడింది. ఏళ్ల తరబడి సాగు చేసుకుంటున్న పేదలు టీడీపీ ప్రభుత్వంలో పట్టాలు వస్తాయని ఆశతో ఎదురు చూస్తున్నారు. దివంగత ముఖ్యమంత్రి వైఎస్సార్ హయాంలో భూ పంపిణీ 2005 నుంచి ప్రారంభమై 2011–12 వరకూ కొనసాగింది. 2014 ఏప్రిల్‌లో జరిగిన ఎన్నికల్లో గెలుపొంది అధికారంలోకి వచ్చిన టీడీపీ ప్రభుత్వం భూ పంపిణీకి చెక్ పెట్టింది. నాలుగేళ్ల కాలంలో చోటా, బడా నాయకులు ఆక్రమణలకు సరిపోయిందే కానీ అర్హులైన పేదలకు మాత్రం ఒక్క ఎకరా భూమిని పంపిణీ చేయలేదు. డివిజన్‌లో మార్కాపురం, యర్రగొండపాలెం, గిద్దలూరు నియోజకవర్గాల్లో 12 మండలాలు ఉన్నాయి. ఇందులో గత ప్రభుత్వ హయాంలో భూ పంపిణీ వివరాలు

డివిజన్ మొత్తం మీద 6,837 మంది లబ్ధిదారులకు 13,811.67 హెక్టార్ల భూమిని పంపిణీ చేశారు. 7 విడతలుగా జరిగిన భూ పంపిణీలో ఎస్సీలు 2,653 మంది, ఎస్టీలు 1023 మంది, బీసీలు 1765 మంది, మైనార్టీలు 93 మంది, ఓసీలు 1303 మంది ఉన్నారు. డివిజన్‌లో ప్రభుత్వ పోరంబోకు భూమి పెద్దారవీడు, మార్కాపురం, అర్ధవీడు, బేస్తవారిపేట తదితర మండలాల్లో వందల ఎకరాల్లో ఉన్నప్పటికీ ప్రభుత్వం భూ పంపిణీకి ఆదేశాలు ఇవ్వకపోవటంతో పేద ప్రజలు భూ యజమానులు కాలేకపోతున్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికైన స్పందించి భూ పంపిణీ చేయాలని కోరుతున్నారు. అసైన్‌మెంట్ కమిటీ ద్వారా ఎమ్మెల్యేల అధ్యక్షతన గతంలో భూ పంపిణీ జరిగేది. చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అయిన తరువాత అసైన్‌మెంట్ కమిటీ రద్దు చేయటంతో పాటు భూ పంపిణీ కూడా నిలిచిపోయింది.

మండలం	లబ్ధిదారులు	పంపిణీ చేసిన భూమి(హెక్టార్లలో)
అర్ధవీడు	361	877.36
బేస్తవారిపేట	420	821.12
కంభం	142	244.29
దోర్నాల	545	1057.76
గిద్దలూరు	335	745.74
కొమరోలు	73	156.87
మార్కాపురం	651	967.71
పెద్దారవీడు	460	714.09
పుల్లలచెరువు	1622	3,624.01
రాచర్ల	214	375.64
త్రిపురాంతకం	1036	1967.04
యర్రగొండపాలెం	978	2760.04


భూ పంపిణీ చేయాలి



ప్రభుత్వం అర్హులైన పేదలకు భూ పంపిణీ చేయాలని గతంలో రెవెన్యూ అధికారులకు అర్జీలు ఇచ్చాం. నాలుగేళ్ల ఈ ప్రభుత్వంలో పేదలకు ఇంత వరకు భూ పంపిణీ జరగకపోవటంతో పేదలు గానే మిగిలి పోతున్నారు. కూలీలుగా పొలాల్లో పనులకు వెళ్తున్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి భూ పంపిణీ చేయాలి.

– *ఉడుముల కోటిరెడ్డి*, వైఎస్సార్ సీపీ రైతు విభాగం నేత

అర్జీలు ఇచ్చినా స్పందన లేదు



గత నాలుగేళ్లుగా అర్హులైన పేదలకు భూ పంపిణీ చేయాలని మార్కాపురం ఆర్డీఓ కార్యాలయం ఎదుట ధర్నాలు చేసి అర్జీలు ఇచ్చినా, ఇంత వరకు పంపిణీ చేయలేదు. పెద్దదోర్నాల, పెద్దారవీడు, యర్రగొండపాలెం, మార్కాపురం, తదితర మండలాల్లో పేదలు భూ పంపిణీ కోసం ఎదురు చూస్తున్నారు. అధికారులు స్పందించి భూ పంపిణీ చేయాలి.

– *గాలి వెంకట్రామిరెడ్డి*, రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు

న్యూ ఇయర్ విషాదం

న్యూ ఇయర్ వేడుకలు రెండు కుటుంబాల్లో విషాదం నింపాయి. అర్ధ రాత్రి ఫ్రెండ్స్‌కు శుభాకాంక్షలు చెప్పేం దుకు వెళ్లిన ఇద్దరి ప్రాణాలు గాలిలో కలిశాయి. మరొకరు చావుబతుకుల మధ్య కొట్టుమిట్టాడుతున్నారు. ఎదురె దురుగా వచ్చిన రెండు బైకులు బలంగా ఢీకొనడంతో ప్రమాదం జరిగింది. మృతుల కుటుంబాలు, బంధువుల్లో విషాద ఛాయలు అలుముకున్నాయి. ఈ దుర్ఘటన ముండ్లమూరు మండలం భీమ వరం వద్ద ఆదివారం అర్ధరాత్రి జరిగింది.

- ఎదురెదురుగా వచ్చి రెండు బైకుల ఢీ
- ఇద్దరు యువకుల దుర్మరణం
- మరొకరికి తీవ్ర గాయాలు
- పరిస్థితి విషమం




దాసరి వెంకటేశ్వర్లు, సిరిగిరి బ్రహ్మయ్య మృతదేహాలు



విష్ణువదనంలో బ్రహ్మయ్య భార్య కళ్యాణి



రోదిస్తున్న వెంకటేశ్వర్లు తల్లి, అక్క

ముండ్లమూరు: మండలంలోని భీమవరానికి చెందిన దాసరి వెంకటేశ్వర్లు (వెంకీ) (20), పగిడిపల్లి నవీన్‌కు మార్లు చిన్ననాటి నుంచి స్నేహితులు. వెంకటేశ్వర్లు బెంగళూరులో బేల్దారి పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. నవీన్ గ్రామంలోనే ఆటో నడుపుకుంటు న్నాడు. వెంకటేశ్వర్లు క్రిస్మస్‌కు స్వగ్రామం వచ్చాడు. జనవరి ఒకటో తేదీ వరకు ఉండమని స్నేహితులు కోర డంతో అంగీకరించాడు. ఇద్దరూ ఆదివారం అర్ధరాత్రి న్యూ ఇయర్ వేడుకలను మరికొంత మంది స్నేహితుల తో కలిసి సెలబ్రేట్ చేసుకున్నారు. సమీప మారెళ్లలో స్నేహితులకు శుభాకాంక్షలు చెప్పేందుకు బైకుపై బయ ల్దేరారు. స్నేహితులను కలిసి తిరుగు ప్రయాణంలో భీమవరం వద్ద ఎదురుగా వచ్చిన మరొక ద్విచక్ర వాహనం ఢీకొట్టింది. ప్రమాదంలో వెంకటేశ్వర్లు, పూరిమెట్లకు చెందిన సిరిగిరి బ్రహ్మయ్య(28)లు తీవ్రంగా గాయపడి అక్కడికక్కడే మృతి చెందారు. నవీన్‌కుమార్‌కు తీవ్ర గాయాలయ్యాయి. బ్రహ్మయ్య న్యూ ఇయర్ వేడుకలు భీమవరానికి చెందిన తన స్నేహి తుడు మాగులూరి ప్రసాద్‌తో కలిసి చేసుకునేందుకు ఇంటి నుంచి ఆదివారం రాత్రి 11 గంటలకు బైకుపై బయల్దేరాడు. స్నేహితునితో కలిసి వేడుకలు ముగించు కొని తిరిగి స్వగ్రామం వెళ్తుండగా మార్గమధ్యంలో పూరిమెట్ల –భీమవరం మధ్యలో ఎదురుగా వచ్చిన ద్విచక్ర వాహనాన్ని ఢీకొట్టడంతో ప్రమాదం జరిగింది. అర్ధరాత్రి కావడంతో ఆ మార్గంలో ఎవరూ రాక కొద్దిసేపు క్షతగాత్రులు మృత్యువుతో పోరాడి ప్రాణాలు విడిచారు. ఆ తర్వాత పూరిమెట్లకు చెందిన ఓ వ్యక్తి గమ నించాడు. ముగ్గురూ స్పృహలో లేకపోవడంతో వారి వివరాలు తెలుసుకోలేకపోయాడు. రోడ్డుపై పడి ఉన్న సెల్‌లో ఉన్న నంబర్‌కు కాల్ చేయగా నవీన్ స్నేహితుడు మాట్లాడాడు. సమాచారం తెలుసుకున్న స్నేహితులు, కుటుంబ సభ్యులు ప్రమాద స్థలానికి చేరుకొన్నారు. నవీన్‌ను స్థానిక ఆర్ఎంపీవద్దకు తీసుకెళ్లారు. పరిస్థితి విషమంగా ఉండటంతో ఓ ప్రైవేటు వాహనంలో గుంటూరు జిల్లా వినుకొండలోని ప్రైవేటు వైద్యశాలకు తీసుకెళ్లారు. అక్కడి నుంచి ఆ తర్వాత గుంటూరు తర లించారు.

రెండు గ్రామాల్లో విషాద ఛాయలు

భీమవరం, పూరిమెట్ల గ్రామాల్లో విషాద ఛాయలు అలుముకున్నాయి. భీమవరానికి దాసరి శ్రీను, అంజమ్మ దంపతులకు కుమారుడు వెంకటేశ్వర్లు, కుమార్తె ఉన్నారు. వెంకటేశ్వర్లు పెద్ద కుమారుడు కావ డంతో ఇంటర్ చదివించారు. కుటుంబ పోషణ భారం గా ఉండటంతో మధ్యలో మానేసి బేల్దారి పనులకు పంపారు. అప్పటి నుంచి తల్లిదండ్రులకు చేదోడు వాదోడుగా నిలిచాడు. చేతికందిన వచ్చిన కుమారుడు నూతన సంవత్సరం రోజు రోడ్డు ప్రమాదంలో మృతి చెందడంతో తల్లిదండ్రులు, బంధువులు భోరున విల పించారు. సిరిగిరి బ్రహ్మయ్యకు భార్య కళ్యాణి, మూడేళ్ల అంజన, ఏడాది నందన అనే ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. విషయం తెలిసి భార్య సొమ్మసిల్లి పడిపో యింది. మృతదేహం వద్ద కుటుంబ సభ్యులు కన్నీటిత ర్పంతమయ్యారు. ఏఎస్ఐ ఏలీషా తన సిబ్బందితో సంఘటన స్థలాన్ని పరిశీలించి వివరాలు సేకరించారు. ప్రమాదానికి కారణాలు కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకున్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఏఎస్ఐ తెలిపారు.

మరో యువకుడు కూడా..



మనోజ్‌కుమార్ మృతదేహం

గుడ్లూరు: మోటార్ సైకిల్ అదుపుతప్పి యువకుడు దుర్మరణం చెంది నూతన సంవ త్సరం రోజు తల్లిదండ్రులకు పుత్రశోకం మిగిల్చాడు. ఈ విషాదకర సంఘటన గుడ్లూరు –కందుకూరు ప్రధాన రహదారిలో గుండ్లపాలెం అడ్డ రోడ్డు వద్ద ఆదివారం అర్ధరాత్రి జరిగింది. అందిన వివరాల ప్రకారం.. స్థానిక ఎంఎస్సార్ కాలనీలో నివాసం ఉంటున్న ఊటుకూరు భాస్కర్‌రావు పెద్ద కుమారుడు మనోజ్‌కుమార్ (20) తన స్నేహితుడితో కలిసి బైకుపై ఆదివారం రాత్రి కందుకూరు వెళ్లి తిరిగి అర్ధరాత్రి ఒంటి గంట సమయంలో గుడ్లూరు బయల్దేరారు. గుండ్లపాలెం అడ్డ రోడ్డు వద్దకు వచ్చే సరికి వేగంగా వస్తున్న బైకు అదుపుతప్పి బోల్తా కొట్టింది. బైకుపై ఉన్న ఇద్దరూ ఎగిరి కిందపడ్డారు. తలకు తీవ్ర గాయాలు కావడంతో మనోజ్‌కుమార్ అక్కడికక్కడే మృతి చెందాడు. మరో యువకుడు స్వల్ప గాయాలతో బయటపడ్డాడు. చేతికి అందివచ్చిన కుమారుడు రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన విషయం తెలుసుకున్న తల్లిదండ్రులు కన్నీరుమున్నీరుగా విలపించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం కోసం కందుకూరు ఏరియా వైద్యశాలకు తరలించి అనంతరం బంధువులకు అప్పగించినట్లు పోలీసులు తెలిపారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఏఎస్ఐ మస్తాన్ షరీఫ్ తెలిపారు.

పర్యావరణం కోసం పోలీసులు సైకిల్ యాత్ర



తాలూకా సీఐతో మాట్లాడుతున్న ఎస్పీఎఫ్ కమాండెంట్ నరసింహారావు



ఒంగోలు వచ్చిన సైకిల్ యాత్ర

ఒంగోలు క్రైం:

పర్యావరణ పరిరక్షణలో భాగంగా స్పెషల్ ప్రొటెక్షన్ ఫోర్స్ (ఎస్పీఎఫ్) పోలీసులు చేస్తున్న సైకిల్ యాత్ర సోమ వారం సాయంత్రానికి ఒంగోలు చేరుకుంది. ఎస్పీఎఫ్ కమాండెంట్ డాక్టర్ కె.నరసింహారావు ఆధ్వర్యంలో రిలే సైకిల్ యాత్ర వారం రోజుల నుంచి చేస్తున్నారు. శ్రీకాకుళం నుంచి బయల్దేరిన ఈ సైకిల్ యాత్ర స్వచ్ఛ పర్యావరణం కోసం చేపట్టారు. శ్రీకాకుళంలో బయల్దేరిన పోలీసులు మూడు, నాలుగు బృందాలుగా ఏర్పడి సైకిల్ యాత్ర చేస్తు న్నారు. అందులో భాగంగా 150 మందితో కూడిన సైకిల్ యాత్ర 'సైకిల్ ప్రయాణం–స్వచ్ఛ పర్యావరణం' అన్న నినాదంతో చేపట్టారు. స్వచ్ఛమైన గాలి పర్యావరణానికి మూలమని, పర్యావరణాన్ని కాపాడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందంటూ సైకిల్‌యాత్రతో ముందుకు సాగుతు న్నారు. 'వ్యయం సున్న – వ్యాయామం మిన్న' అన్న నినాదంతో సైకిల్ యాత్ర చేపట్టినట్లు ఎస్పీఎఫ్ కమాండెంట్ డాక్టర్ కె.నరసింహారావు పేర్కొన్నారు. సైకిల్ యాత్ర ద్వారా పర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్పించటమే ప్రధాన ధ్యేయమన్నారు. ఒంగోలుకు చేరు కున్న సైకిల్ యాత్ర సభ్యులు జిల్లా పోలీసు కార్యాలయా నికి ఆనుకొని ఉన్న పోలీసు కళ్యాణ మండపంలో బస చేశారు. మంగళవారం ఉదయాన్నే సైకిల్ యాత్ర బయల్దేరి నెల్లూరు జిల్లాకు వెళ్తుంది.

చికిత్స పొందుతున్న వృద్ధుడి మృతి

ముండ్లమూరు:

మండలంలోని ఉల్లగల్లు గ్రామానికి చెందిన కొండవీటి సుబ్బారావు (68) ట్రాక్టర్ ఢీకొనడంతో తీవ్రంగా గాయపడి ఒంగోలులో చికిత్స పొందుతూ సోమవారం మృతి చెందాడు. వివ రాలు.. గ్రామానికి చెందిన సుబ్బారావు, మరికొంత మంది డిసెంబర్ 30వ తేదీ రాత్రి గ్రామంలోని బొడ్డురాయి మెట్లపై కూర్చొని మాట్లాడు కుంటున్నారు. అటుగా వెళ్తున్న ట్రాక్టర్ అదుపుతప్పి సుబ్బారావును ఢీకొట్టింది. తీవ్రంగా గాయపడటంతో ఆయన్ను చికిత్స కోసం ఒంగోలులోని ఓ ఆస్పత్రికి తరలించారు. చికిత్స పొందుతూ సుబ్బా రావు మృతి చెందాడు. ప్రమాదం జరిగిన వెంటనే ట్రాక్టర్ డ్రైవర్ పరారయ్యాడు. భార్య సీతారావమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు హెడ్ కానిస్టేబుల్ బండి శ్రీను తెలిపారు.

కార్మికుడి ఉసురు తీసిన గ్రానైట్ రాయి

మేదరమెట్ల: తిమ్మనపాలెం గ్రోత్ సెంటర్‌లోని జ్యోతి రాక్స్ గ్రానైట్‌లో పనిచేస్తున్న కార్మికుడిపై పెద్ద రాయి పడటంతో అక్కడికక్కడే మృతి చెందాడు. ఈ సంఘటన ఆదివారం రాత్రి జరగగా సోమవారం వెలుగులోకి వచ్చింది. వివరాలు.. జార్ఖండ్ రాష్ట్రానికి చెందిన రోహి దాస్ ఖురాన్ (29) నాలుగు రోజుల కిందట జ్యోతి రాక్స్ గ్రానైట్‌లో కార్మికుడిగా చేరాడు. పనిలో భాగంగా రాయి కటింగ్ చేస్తుండగా ప్రమాదవశాత్తు అది పైన పడటంతో కార్మికుడు తీవ్రంగా గాయప డ్డాడు. క్షతగాత్రుడిని అద్దంకి ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. అప్ప టికే మృతి చెందినట్లు వైద్యులు ధ్రువీకరించారు. గ్రానైట్ కంపెనీ ప్రతినిధి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తు న్నారు.

బైక్ అదుపుతప్పి ఎలక్ట్రీషియన్ మృతి



సత్యనారాయణ మృతదేహం

అవుకు (కర్నూలు): బైకు అదుపు తప్పడంతో ఎలక్ట్రీషియన్ మృతి చెందాడు. అవుకు శివారులో సోమవారం తెల్లవారు జామున ఈ ఘటన చోటుచేసుకుంది. ఎస్ఐ వెంకట్రామిరెడ్డి తెలిపిన వివరాల మేరకు.. ప్రకాశం జిల్లా తర్లుపాడు మండలం రొల్లగుం పాడు గ్రామానికి చెందిన సత్యనారాయణ (45)..అవుకు టన్నెల్ నిర్మాణ పనుల్లో ఎలక్ట్రీషియన్‌గా విధులు నిర్వహిస్తున్నాడు. ఈ క్రమంలో ఆదివారం రాత్రి విధులు ముగించుకొని ఇంటికి వస్తుండగా స్థానిక ఎస్సార్బీసీ (శ్రీశైలం రైట్ బ్యాంక్ కెనాల్) వద్ద అడ్డంగా పంది వచ్చింది. దీంతో బైక్ అదుపుతప్పి కిందపడ్డాడు. తలకు తీవ్ర గాయం కావడంతో స్థానికులు బనగానిపల్లె ప్రభుత్వ వైద్యశాలకు తరలిస్తుండ గా మార్గమధ్యంలో మృతి చెందాడు. మృతుడికి భార్య, ఇద్దరు కుమా ర్తెలు ఉన్నారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు ఎస్ఐ తెలిపారు.

ద్విచక్ర వాహనం అదుపుతప్పి ఇద్దరికి గాయాలు

చీరాల అర్బన్: ద్విచక్ర వాహనం అదుపుతప్పి ఇద్దరికి తీవ్ర గాయాల య్యాయి. ఈ సంఘటన పర్చూరు వ్యవసాయ మార్కెటింగ్ యార్డు వద్ద సోమవారం జరిగింది. వివరాలు.. పర్చూరు మండలం పెద్దివారిపాలెనికి చెందిన ఆర్.పవన్ తన స్నేహితుడితో కలిసి ద్విచక్ర వాహనంపై పర్చూరు వెళ్లి అనంతరం స్వగ్రామం బయల్దేరారు. వ్యవసాయ మార్కెటింగ్ యార్డు వద్ద ద్విచక్ర వాహనం అదుపుతప్పడంతో ఇద్దరికీ తీవ్ర గాయాల య్యాయి. క్షతగాత్రులు చికిత్స కోసం చీరాల ఏరియా వైద్యశాలలో చేర్చారు. ఔటుపోస్టు పోలీసులు వివరాలు నమోదు చేసుకున్నారు.

టీడీపీ నేతల ఘర్షణ

సీఎస్‌పురం: మండలంలోని పెదగోగులపల్లి టీడీపీ నాయకుల విభే దాలు భగ్గుమన్నాయి. గ్రామానికి చెందిన టీడీపీ నాయకుల మధ్య కొంతకాలంగా సఖ్యత లేని విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో పార్టీ సీనియర్ నాయకుడు పి.రవికుమార్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం అభి వృద్ధి కమిటీ ఛైర్మన్ పదవికి కూడా రాజీనామా చేశారు. మంగళవారం నుంచి జరగనున్న జన్మభూమి కార్యక్రమంలో పింఛన్ల కోసంలబ్ధి దారులను ఎంపిక చేసేందుకు టీడీపీ నాయకులు సోమవారం రాత్రి ఎంపీపీ కార్యాలయంలో సమావేశమయ్యారు. అక్కడ అధికార పార్టీకి చెందిన ఇరువర్గాల నాయకులు బాహాబాహీకి దిగారు. ఆధార్‌కార్డులు లేని వారిని, అనర్హులను కూడా ఓ వర్గానికి చెందిన నాయకులు పింఛ న్లకు ఎంపిక చేసినట్లు తెలుస్తోంది. అర్హులను కాదని, అనర్హులను ఎలా ఎంపిక చేస్తారంటూ మరో వర్గం నాయకులు ప్రశ్నించడంతో ఘర్షణ ప్రారంభమైంది. వివాదం చినికిచినికి గాలివానలా మారి ఎంపీపీ అల్లూరయ్య సమక్షంలోనే కొట్టుకున్నారు. ఓ నాయకుడి తలపై తీవ్ర గాయమైనట్లు సమాచారం.



కడదాకా నీవెంటే..





ఎవరో తెలియదు.. ఎందుకో తెలియదు.. వైఎస్ రాజశేఖరరెడ్డిపై ప్రేమాభిమానాలు పెంచుకున్నారు. ఆ కుటుంబానికి అండగా ఉండాలని నిశ్చయించుకున్నారు. వందల కిలోమీటర్ల దూరం నడుస్తూ అభిమానాన్ని చాటుకుంటున్నారు.. కృష్ణా జిల్లా గుడివాడకు చెందిన వైఎస్.ప్రశాంత్, గుంటూరు జిల్లా మల్లయపాళెంకు చెందిన లంకపోటు సుబ్బారెడ్డి. గతంలో వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చేపట్టిన ఓదార్పు యాత్ర.. వైఎస్ షర్మిల చేపట్టిన పాదయాత్రల్లో తుదివరకు నడిచి తమ అభిమానాన్ని చాటుకున్నారు. ఇప్పుడు ప్రజాసంకల్పయాత్రలో ఇడుపులపాయ నుంచి నడుస్తూ వస్తున్నట్లు వారు పేర్కొన్నారు.

–చిత్తూరు అర్బన్

మూగ వేదన!



తంబళ్లపల్లెలోని సిద్ధారెడ్డి కాలనీకి చెందిన డి రాజేశ్వరికి మాటలు రావు. పుట్టుకతోనే మూగ. వికలాంగ పింఛన్ మంజూరు కోసం ముప్పుతిప్పలు పడాల్సి వస్తోంది. మాటలు రావని చెప్పడానికి సాక్ష్యం కావాలని అధికారులు చెప్పడంతో వైద్యుల వద్దకు వెళ్లింది. వారిచ్చిన ధ్రువీకరణ పత్రంలో 42 శాతం మాత్రమే వైకల్యం ఉండడంతో రాజేశ్వరి పింఛన్‌పై ఆశలు వదులుకుంది. పర్సెంటేజీతో పనిలేకుండా వైకల్యం ఉన్నవారందరికీ పింఛన్ ఇవ్వాలని రాజేశ్వరి తన సహాయకురాలి ద్వారా జగన్ వద్ద మొరపెట్టుకున్నారు.

– చిత్తూరు అర్బన్

ఎన్నాళ్లీ నోటీసులు?



'ఎప్పుడో బ్యాంకులో బంగారు కుదువబెట్టి లోను తీసుకున్నానప్పా. దాన్ని కట్టేసి వస్తువులు (ఆభరణాలు) కూడా తెచ్చేసినా. కానీ ఇంకా నేను అప్పు కట్టాలని బ్యాంకు వాళ్లు నోటీసులు పంపుతానే ఉండారు. ఎవుర్నిపోయి అడిగేదప్పా..' అంటూ కురబలకోట మండలం గొర్లవారిపల్లెకు చెందిన ఆనందరెడ్డి వైఎస్ జగన్ వద్ద ఆవేదన వ్యక్తం చేశారు. తంబళ్లపల్లె నియోజకవర్గం కడపక్రాస్ వద్ద వైఎస్ జగన్‌తో పాటు ప్రజాసంకల్పయాత్రలో నడిచిన ఆనందరెడ్డి తన బాధల్ని చెప్పుకున్నారు. చిన్నతిప్పసముద్రం ఇండియన్ బ్యాంకులో బంగారు ఆభరణాలపై రుణం తీసుకుని చెల్లించేసినప్పటికీ ఇంకా బ్యాంకు అధికారుల నుంచి నోటీసులు వస్తూనే ఉన్నాయన్నారు.

కష్టాలు..కన్నీళ్లు



'అయ్యా.. ఓ ముఖ్యమంత్రి బిడ్డె ఉండి నువ్వీ ఎండలో తిరగతా ఉండావు. పగోడికీ వద్దయ్యా ఈ కట్టం. మాలాంటి కూలినాలీ సేసెటోల్ని ఈ గవర్నమెంటు రోజుకో మోసం సేస్తా ఉండాది. లోనంతా తోసేస్తామన్నారు. ఇళ్లు కట్టిస్తామన్నారు. ఎక్కడ కట్టించినారు..? అంతా మోసం. మీకండాగా మేముంటాం..' అంటూ చింపిరెడ్డిగారిపల్లెకు చెందిన రైతు చిన్నప్ప వైఎస్ జగన్ ఎదుట కన్నీళ్లు పెట్టుకున్నారు. ఈయన్ను వైఎస్ జగన్ ఆప్యాయంగా ఆలింగనం చేసుకోవడంతో ఒక్కసారిగా ఉద్వేగానికిలోనై కన్నీళ్లు పెట్టుకున్నారు.

రూపాయి కూడా రాలేదు



'సామీ.. పొలంలో నీళ్లు లేవు. కూలీనాలీ చేసి బతకతా ఉండాం. పాడి కోసం బ్యాంకులో నగలు పెట్టి 2013లో డబ్బు తీసుకున్నా. ఎలక్షన్‌కు ముందు చంద్రబాబు రుణమాఫీ చేస్తామన్నారు. కానీ మాకేమీ సేయకపోవడంతో డబ్బు కట్టేసి నగలు తెచ్చుకున్నా. మళ్లీ రూ.64 వేలు లోను తీసుకున్నా. అది కూడా కట్టేసినా. కానీ నా అప్పును కొట్టేస్తా ఉండామని రుణమాఫీ కాయితాన్నిచ్చారు. బ్యాంక్‌కు వెళితే రూపాయి కూడా రాలేదని సెబుతా ఉండారు' అంటూ గుర్రంకొండ మండలం మర్రిమేకలపల్లెకు చెందిన రైతు పోటగనం నాగిరెడ్డి వైఎస్ జగన్ వద్ద ఆవేదన వ్యక్తం చేశారు. సీటీఎం వద్ద జననేతను కలిసి ప్రభుత్వం తనకు అందచేసిన రుణమాఫీ పత్రాన్ని చూపించారు.

జనహితుడు



మదనపల్లె నియోజకవర్గంలోని చిన్నతిప్పసముద్రంలో సోమవారం ప్రజా సంకల్పయాత్రకు స్వాగతం పలుకుతున్న జనం



జగన్‌కు అభివాదం చేస్తున్న మట్టివారిపల్లె గ్రామస్తులు



ఆర్‌సి కురవపల్లెలో రైతు కష్టాన్ని ఆలకిస్తూ..

• మరువలేని అభిమానం



వైఎస్సార్, జగన్ చిత్రపటాన్ని అందజేస్తున్న అభిమానులు

• మీ వెంటే..



జగన్‌మోహన్‌రెడ్డి వెంట నడుస్తున్న అక్కాచెల్లెమ్మలు

నాలుగేళ్ల టీడీపీ పాలన
రోజులు గడుస్తున్నా దరి
దోపిడీ రాజ్యంలో నలిగి
అరాచక ప్రభుత్వం ఇంకె

నేనున్నానంటూ జననేత
బడుగు బలహీన వర్గాల్లో
నవరత్నాలతో వెల్లివిరిసి
రాజన్న రాజ్యం మళ్లీ తె

పేదల జీవితాల్లో వెలుగు
రైతు కష్టానికి ప్రతిఫలం
ప్రతి ఇంటా ఆనంద కాం
ఇదే జనహితుడి సంకల్ప

• సంకల్ప సారథ



ముదివేడు వద్ద పాదయాత్రల
ఎమ్మెల్యేలు నారాయణస్వామి





అంతా అస్తవ్యస్తం
చేరని సంక్షేమం
పోతున్న జనం
న్నాళ్లంటున్న ప్రజానీకం

అడుగేసిన తరుణం
ల్లో గుండె నిండా ధైర్యం
న ఆనందం
స్తారనే నమ్మకం

లు నింపాలనే ఆశయం
దక్కాలనే ధ్యేయం
ంతులు నింపాలనే లక్ష్యం
ం.

ులు



ో ఎంపీ విజయసాయిరెడ్డి,
, సునీల్‌కుమార్

మధుర జ్ఞాపకం



సిద్ధారెడ్డిగారిపల్లెలో వైఎస్ జగన్‌తో చెల్లెమ్మల సెల్ఫీ

అవ్వకు భరోసా



కడప క్రాస్ వద్ద అవ్వను పలకరిస్తున్న మనవడు

కష్టాలు వింటూ..




అవ్వ కష్టాలు తెలుసుకుంటున్న జననేత

ప్రగతి రథానికి బాసటగా



వైఎస్ జగన్‌తో ఆర్టీసీ డ్రైవర్, కండక్టర్ కరచాలనం



మిద్దెపై నుంచి జగన్‌కు అభివాదం చేస్తున్న అభిమానులు

Praja Sankalpa Yaatra



సంకల్పానికి బాసటగా



అడ్డగిద్దవారిపల్లె వద్ద జగన్ రాక కోసం వేచి ఉన్న మహిళలు

ఎదురుచూపు



మదనపల్లె : చిలకవారిపల్లెలో జననేతను చూసేందుకు..

నవశకం



కాయలవారిపల్లెలో నవరత్నాలను వివరిస్తున్న జగన్

ఆత్మీయ స్పర్శ



కడప క్రాస్ వద్ద ప్రయాణికులతో జగన్ కరచాలనం

నేనున్నా..



అడ్డగిద్దవారిపల్లె వద్ద అక్కాచెల్లెమ్మలతో మాటామంతి

నూతన సంవత్సర డైరీలు, క్యాలెండర్ల ఆవిష్కరణ



ఏపీ ఎన్‌జీఓ అసోసియేషన్ క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న కలెక్టర్ వినయ్‌చంద్

ఒంగోలు టౌన్: ఏపీ ఎన్‌జీఓ అసోసియేషన్ జిల్లా శాఖ ముద్రించిన నూతన సంవత్సర క్యాలెండర్‌ను కలెక్టర్ వి.వినయ్‌చంద్ సోమవారం తన క్యాంపు కార్యాలయంలో ఆవిష్కరించారు. కార్యక్రమంలో అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు బండి శ్రీనివాసరావు, కార్యదర్శి కె.శరత్‌బాబు, జిల్లా నాయకులు ఏ స్వాములు, ఆర్ సీహెచ్ కృష్ణారెడ్డి, కె.శివకుమార్, ఎన్.శ్రీనివాసరావు, డి.నాగేశ్వరరావు, ఐసీహెచ్ మాలకొండయ్య, ఎం.వెంకటేశ్వరరెడ్డి, కె.కోటేశ్వరమ్మ, నాసర్‌మస్తాన్‌వలి, మహిళా విభాగం రాష్ట్ర వైస్ చైర్మన్ పీ మాధవి, జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు బీ పద్మకుమారి, ఎన్‌వీ విజయలక్ష్మి తదితరులు ఉన్నారు. ఎన్‌జీఓ హోమ్ ఆవరణలో నిర్మిస్తున్న నూతన కల్యాణ మండప నిర్మాణ పనులను పరిశీలించాలని అసోసియేషన్ నాయకులు కలెక్టర్‌ను కోరారు.

ఏపీటీజీ డైరీని ఆవిష్కరించిన డీటీఓ

ఒంగోలు: ఆంధ్రప్రదేశ్ టీచర్స్‌గిల్డ్ జిల్లా శాఖ రూపొందించిన నూతన డైరీని జిల్లా ఖజానాశాఖ అధికారిణి వెంకట రమణ ఆవిష్కరించారు. కార్యక్రమంలో సహాయ ఖాజానాశాఖ అధికారులు ముజఫర్‌బేగ్, జి.లక్ష్మీనారాయణ, ఎయిడెడ్ ఉపాధ్యాయ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి సీహెచ్.ప్రభాకరరెడ్డి, వెంకట్రావు, రమేష్, సత్యం, నిర్మల జ్యోతి, కళ్యాణి, శిరోమణి, డేనియల్, రవి.నాగాచారి పాల్గొన్నారు.

జిల్లా గ్రంథాలయ సంస్థ ఉద్యోగుల క్యాలెండర్ ఆవిష్కరణ

ఒంగోలు టౌన్: జిల్లా గ్రంథాయల సంస్థ ఉద్యోగుల సంఘం ముద్రించిన నూతన సంవత్సర క్యాలెండర్‌ను జాయింట్ కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి సోమవారం తన ఛాంబర్‌లో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి వీ కోటిరెడ్డి, ఉద్యోగుల సంఘం జిల్లా నాయకులు ఎస్ మధుసూదనరావు, ఏ ప్రసాద్, కే శ్రీకృష్ణ, కే చిన్నపరెడ్డి, వెంకటేశ్వరరెడ్డి, అజయ్‌బాబు ఉన్నారు.

డైరీలను ఆవిష్కరించిన పీడీసీసీబీ చైర్మన్

ఒంగోలు: ఏపీ కోఆపరేటివ్ సెంట్రల్ బ్యాంక్ ఎంప్లాయీస్ అసోసియేషన్, ఏపీ ఎస్సీ, ఎస్టీ, బీసీ యూనియన్ల డైరీలను ప్రకాశం జిల్లా సహకార కేంద్ర బ్యాంకు చైర్మన్ కండే శ్రీనివాసరావు సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉద్యోగ సంఘాల యూనియన్లు చెప్పిన సమస్యలను త్వరలోనే పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. బ్యాంకు డైరెక్టర్ రాచగర్ల వెంకట్రావు మాట్లాడుతూ బ్యాంకు ఉద్యోగులంతా కష్టపడి పనిచేసి ఈ సంవత్సరం కూడా రుణాల రికవరీలో జిల్లా బ్యాంకును రాష్ట్రస్థాయిలో ప్రథమ స్థానంలో నిలపాలన్నారు. రబీ 2017–18 ఆర్థిక సంవత్సరానికి ఈనెల 15వ తేదీలోగా రూ.20 కోట్ల రుణాలను బట్వాడా చేస్తే మరో రూ.30 కోట్లు ఇచ్చేందుకు ఆప్కాబ్ సిద్ధంగా ఉందన్నారు. కార్యక్రమంలో బ్యాంకు డైరెక్టర్ రాచగొర్ల వెంకట్రావు, పూసపాటి సుబ్బరాజు, బ్యాంకు సీఈవో ఎన్.రాజయ్య, డీజీఎం కె.రాఘవయ్య, బి.అంజయ్య తదితరులు పాల్గొన్నారు.



ఏపీటీజీ డైరీని ఆవిష్కరిస్తున్న డీటీవో వెంకట రమణ



డైరీని ఆవిష్కరిస్తున్న పీడీసీసీబీ చైర్మన్ కండె శ్రీనివాసరావు

చిన్నబోతున్న చిరుధాన్యాల సాగు



రాగి పంట

ఒంగోలు టూటౌన్: చిరుధాన్యాల సాగుకు ప్రోత్సాహం లేకుండా పోతోంది. ఏటా పంట సాగు తగ్గిపోతోంది. రాగి, ఉలవ, కొర్ర, ఆరిగ, వరిగ, సోమసాగు వంటి పంటలకు ప్రోత్సాహం ఇవ్వడంలో వ్యవసాయ శాఖ నిర్లక్ష్యం వహిస్తోంది. వాణిజ్య పంటల ప్రవేశంతో చిరుధాన్యపు పంటలు నిరాదరణకు గురవుతున్నా.. కనీస ప్రచారం లేకపోవడంతో రైతులు వాటిని వదిలేస్తున్నారు. పదిహేళ్ల క్రితం గ్రామీణ ప్రాంతాల్లో ఎటు చూసినా ఈ సీజన్‌లో రాగి, ఉలవ, కొర్ర, ఆరిగ, వరిగ వంటి పంటలు కనుచూపు మేర కనిపించేవి. దశాబ్దకాలంగా ఈ పంటలు జిల్లాలో కనిపించడం లేదు. చిన్న, చిన్న కమతాలు ఉన్న సన్న, చిన్నకారు రైతులు అక్కడక్కడా నామమాత్రంగా పండించడం మినహా ఆశించిన స్థాయిలో పంటలు సాగుకు నోచుకోవడం లేదు. పట్టణాల్లో రాగి సంగటికి ఇప్పటికీ డిమాండ్ ఉంది. ఎన్నో పోషక విలువలున్న రాగి సంగటికి ఆదరణ తగ్గలేదు. మధుమేహం, రక్తపోటు వంటి రోగాలతో బాధపడేవారికి రాగి సంగటి ఎంతో ఊరటనిస్తుంది. సాగు విస్తీర్ణం పడిపోవడంతో మార్కెట్లో అరకొరగా దొరికే రాగులకు అధిక డిమాండ్ ఉంది. అదే విధంగా ఉలవ పంట కనుమరుగవుతోంది. వేలాది హెక్టార్లలో సాగు చేసే పంట వాణిజ్య పంటల ప్రవేశంతో వందల హెక్టార్లలో కూడా సాగుకు నోచుకోవడం లేదు. ఉలవలు మనుష్యులకే కాక పశువులకు కూడా బలవర్ధకమైన ఆహారం. ఉలవ గుగ్గిళ్లు, ఉలవ చారు చాలా రుచిగా ఉంటాయి. ఒంగోలు గిత్తలకు ఉలవలు పట్టిస్తారు. ఉలవ సాగు తగ్గడంతో మార్కెట్‌లో మంచి డిమాండ్ ఉంది. 2014–15లో ఖరీఫ్, రబీ సీజన్‌లో ఈ పంటల సాగును పరిశీలిస్తే ఏ మేరకు చిరుధాన్యపు పంటలు సాగవుతున్నాయో అర్థమవుతుంది. ఖరీఫ్‌లో రాగి 75 హెక్టార్ల సాధారణ విస్తీర్ణం చేయాల్సి ఉండగా కేవలం 24 హెక్టార్లకే పరిమితమైంది. ఉలవ సాగు కూడా అంతంత మాత్రంగానే సాగవుతూ వస్తోంది. కొర్ర, వరిగ, సోమ వంటి పంటలు మచ్చుకైనా కనిపించడం లేదు. చిరుధాన్యపు పంటల మొత్తం సాధారణ విస్తీర్ణం 425 హెక్టార్లు కాగా 138 హెక్టార్లకే పరిమితమైంది. ఇదే ఏడాది రబీలో రాగి పంట 1129 హెక్టార్లలో 166 హెక్టార్లలో మాత్రమే సాగైంది. ఉలవ పంట 277 హెక్టార్లకు గాను 25 హెక్టార్లకు పడిపోయింది. ఇంకా వరిగ, కొర్ర, సామ వంటి పంటలు మొత్తం 951 హెక్టార్లకు గాను 185 హెక్టార్లలోనే సాగయింది. సజ్జ 618 హెక్టార్లకు గాను 60 హెక్టార్లు సాగయింది. జొన్న, సజ్జ వంటి పంటల సాగు సైతం రానురాను తగ్గిపోతోంది. 2016 సంవత్సరంలో ఖరీఫ్‌లో 61 హెక్టార్లలో సాగు చేయాల్సి ఉండగా కేవలం 3 శాతమే సాగయింది. ఉలవ సాగు రెండున్నర హెక్టార్లకే పడిపోయింది. కొర్ర, వరిగ అసలు సాగుకు నోచుకోలేదు.

ఈ ఏడాది ఖరీఫ్‌లో 54 హెక్టార్లకు గాను 21 హెక్టార్లు మాత్రమే సాగయింది. ప్రస్తుతం రబీలో ఎక్కడా సాగైన దాఖలాలు కనిపించడం లేదు. ఏటా జిల్లాలో ఖరీఫ్‌లో 2,42,064 హెక్టార్లు, రబీలో 3,44,321 హెక్టార్ల సాధారణ సాగు లక్ష్యంకాగా చిరుధాన్యం పంటల సాగు ఒక వంతు కూడా సాగుకు నోచుకోవడం లేదు. వర్షాభావంతో ఈ ఏడాది కూడా పంటల సాగు 90 శాతానికి పడిపోయింది. చిరుధాన్యాపు పంటలు సాగుకు నోచుకోలేదు. ఎంతో పౌష్టిక విలువలున్న చిరుధాన్యాల సాగు సర్కార్ నిరాదరణకు గురవుతున్నాయి. పొలం పిలుస్తోంది వంటి కార్యక్రమం పేరుతో తూతూ మంత్రంగా కార్యక్రమాలు నిర్వహించి కోట్లు వృథా చేస్తోంది. ఇంకా రైతు శిక్షణలు, ప్రచార కరపత్రాల పేరుతో ప్రజాధనం దుర్వినియోగం అవుతుందే తప్పా.. ఎంతో విలువైన చిరుధాన్యాల సాగును వ్యవసాయ శాఖ విస్మరిస్తోంది. ప్రభుత్వం ఇప్పటికైనా చిరుధాన్యాల ఆవశ్యకతను గుర్తించి పంటల సాగుకు రాయితీలిచ్చి ప్రోత్సహించాలని రైతులు కోరుతున్నారు.

తెగుళ్ల నివారణతో అధిక దిగుబడి

రైతాంగానికి ఈ వారం వ్యవసాయ సూచనలు

వరి: దాళ్వా పంటను వివిధ రకాల తెగుళ్లు ఆశించడం వలన నారు సరిగా ఎదగకపోవడం, పూర్తిగా ఎండిపోవటం వంటివి జరుగుతాయి. ఆరోగ్యవంతమైన నారు పెరుగుదలకు కింది సూచనలు పాటించాలి

- తెగులు సోకని పంట నుంచి సేకరించిన విత్తనాన్ని నారు పోయటానికి వినియోగించాలి.
- నారు పోయటానికి వాడే విత్తనాన్ని ముందుగా శుభ్రపరిచి తర్వాత విత్తనశుద్ధి చేయాలి.
- నారుమడిని పెంచే ప్రదేశం చుట్టూ గడి లేకుండా శుభ్రం చేయాలి.
- ఎదిగే నారుని తెగుళ్లు ఆశించిన వెంటనే తగిన శిలీంధ్ర నాశినులను వాడి నివారించాలి
- దాళ్వా వరి నారుమళ్లలో అగ్గి తెగులు అధికంగా ఆశిస్తుంది. దాని నివారణకు ట్రైసైక్లోజోల్ 75 శాతం పొడిమందును 0.6 గ్రాములు లీటరు నీటిలో కలిపి పిచికారి చేయాలి.
- మచ్చ తెగులు ఆశించినట్లయితే మ్యాంకోజెబ్ 50 శాతం 2.5 గ్రాములు లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.
- తెగుళ్లు ఎక్కువగా వ్యాపించకుండా ఉండాలంటే నారుమడిలో ఊద వంటి కలుపును ఎప్పటికప్పుడు నివారించాలి.

వేరుశనగ:

- వేరుశనగ 25-30 రోజుల దశలో ఉన్నప్పుడు పచ్చదోమ, ఆకు తినే పురుగులైన ఆకుముడత, పొగాకు లద్దె పురుగు, శనగపచ్చ పురుగు ఆశించే అవకాశం ఉంటుంది.
- పచ్చదోమ నివారణకు డైమిథోయేట్ 400 మి.లీ. లేదా ఇమిడాక్లోప్రిడ్ 60 మి.లీ. అసిటామిప్రైడ్ 60 గ్రా.ను 200 లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.
- ఆకుముడత, లద్దె పురుగు నివారణకి క్వినాల్ఫాస్ 400 మి.లీ. ఎదిగిన పురుగుల నివారణకి థయోడికార్బ్ 200.0 గ్రా. లేదా న్యూవల్యూరాన్ 200.0 మి.లీ. ఒక లీటరు నీటికి కలిపి ఎకరానికి పిచికారి చేయాలి.
- పురుగు ఉధృతి ఎక్కువగా ఉన్న ప్రాంతాల్లో 10 రోజుల తర్వాత పై మందును మరోసారి పిచికారి చేసినట్లయితే పురుగులను పూర్తిగా నివారించవచ్చు.



శనగ పంట



పత్తి పంట

మినుము, పెసర:

అక్టోబర్‌లో మెట్ట భూముల్లో వేసిన పెసర, మినుము పంటలో తామర పురుగు, తెల్లదోమ ఆశించి నష్టం కలుగజేయడమే కాకుండా వైరస్ తెగుళ్లను వ్యాప్తి చేస్తాయి.

- తామర పురుగు నివారణకు ఎసిఫేట్ 1 గ్రా. లేదా ఫిప్రోనిల్ 1.5 మి.లీ. లేదా డైమిథోయేట్ 2 మి.లీ. లేదా థయోమిథాక్సామ్ 0.2 గ్రా. లేదా మోనోక్రోటోఫాస్ 1.6 మి.లీ. ఏదో ఒక మందును ఒక లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.
- తెల్లదోమ నివారణకు ట్రైజోఫాస్ 1.5 మి.లీ., లేక ఎసిఫేట్ 1.0 గ్రా. లేక ప్రొఫెనోఫాస్ 1.5 మి.లీ. లేక ఎసిటామిప్రిడ్ 0.2 గ్రా. లేక థయోమిథాక్సామ్ 0.2 గ్రా. లేక మోనోక్రోటోఫాస్ 1.6 మి.లీ. లేదా డైమిథోయేట్ 2.0 మి.లీ. లేదా మీదైల్ ఓడెమటాన్ 2.0 మి.లీ. ఏదైనా ఒక మందును లీటరు నీటిలో కలుపుకొని పిచికారి చేయాలి.
- పల్లాకు తెగులు, ఆకుముడత తెగుళ్లు ఆశించిన మొక్కలను తొలిదశలోనే గమనించి మొక్కలను పీకి వేసి, తెగులు వ్యాప్తి కారకాలైన రసం పీల్చు పురుగులను నివారించాలి.

పత్తి: పత్తిలో మజ్జిగ తెగులు గమనించారు.

- మజ్జిగ తెగులు నివారణకు నీటిలో కరిగే గంధకం లీటరుకు 3 గ్రా. చొప్పున లేదా కార్బన్‌డిజం లీటరుకు 1 గ్రా. కలిపి పిచికారి చేసుకోవాలి.
- పత్తి పంట తీత దశలో ఉండి ఆకులు వాడినట్లుగా కనిపిస్తుంది. తెగులు మందు లేదా పురుగుమందు పిచికారి చేసేటప్పుడు, పొటాషియం నైట్రేట్ (13:0:45) కలిపి పిచికారి చేసుకోవడం ద్వారా పంటకు నత్రజని పొటాష్ అంది పంట బాగుండటమే కాకుండా, వేసిన పురుగు, తెగులు మందు సమర్థవంతంగా పని చేస్తుంది.

మొక్కజొన్న:

మొక్కజొన్న పంటను రబీ కోస్తా జిల్లాల్లో జనవరి 15 వరకు విత్తుకోవచ్చు.

- ఎకరానికి 8 కిలోల విత్తనం వాడాలి. నేల స్వభావాన్ని బట్టి ఎకరానికి 26,666 నుండి 33,333 మొక్కల సాంద్రత ఉండేలా చూడాలి. నిర్దేశిత మొక్కల సాంద్రత ఉన్నప్పుడు కండె బరువు 250 నుండి 270 గ్రా. ఉంటుంది.
- దుక్కి చేసిన నేలలో 75 సెం.మీ. లేదా 60 సెం.మీ. ఉండునట్లు తూర్పు పడమరలకు బోదెలు చేసుకోవాలి. విత్తనాన్ని బోదెకు ఒక వైపున పై నుండి 1/3వ వంతు ఎత్తులో 20 సెం.మీ. దూరంలో విత్తుకోవాలి.

చెరకు

- ఖరీఫ్ పంట కాలంలో ఆరుతడి పంట లేదా స్వల్పకాలిక వరి సాగు చేసిన రైతులు తరువాత చెరకు పంట సాగు కోసం నేల తయారీ పనులు మొదలుపెట్టుకోవాలి.

మాఘీ జొన్న:

- పూత సమయంలో లేదా గింజ ఏర్పడే దశలో వర్షాలు కురిస్తే గింజ బూజు, బంక కారు తెగుళ్లు ఏర్పడటానికి అవకాశం ఉంది కాబట్టి వాటి నివారణకు సస్యరక్షణ చర్యలు చేపట్టాలి.
- నివారణకు ప్రొపికొనజోల్ మందును 0.5 మి.లీ./లీటరు నీటిలో కలిపి పూత దశలో, గింజ ఏర్పడే దశలో వారం వ్యవధిలో రెండుసార్లు పిచికారి చేసుకోవాలి.

మరిన్ని వివరాలకు మీ జిల్లాలోని ఏరువాక కేంద్రం కోర్డినేటర్ లేదా కృషి విజ్ఞాన కేంద్రం ప్రోగ్రాం కోఆర్డినేటర్‌ను సంప్రదించాలి.

రైతులు మరిన్ని సలహాల కోసం ఈ ఉచిత ఫోన్‌కాల్‌కు కూడా కాల్ చేయవచ్చు – 1800 425 0430

డాక్టర్ కె.రాజారెడ్డి,
విస్తరణ సంచాలకులు,
ఆచార్య ఎన్.జి.రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం,
లాం, గుంటూరు – 522 034.

ఎస్సీ, ఎస్టీ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

- బీఎస్ఎన్ఎల్ ఎస్సీ, ఎస్టీ ఉద్యోగుల సంక్షేమ సంఘం డిమాండ్

ఒంగోలు వన్‌టౌన్: బీఎస్ఎన్ఎల్ ఎస్సీ, ఎస్టీ ఉద్యోగుల సంక్షేమ సంఘం అత్యవసర సమావేశం సోమవారం ఉదయం పాత టెలిఫోన్ ఎక్స్చేంజి కార్యాలయంలో నిర్వహించారు. సంఘం జిల్లా కార్యదర్శి పైనం ఆరోగ్యం అధ్యక్షతన నిర్వహించిన ఈ సమావేశంలో జిల్లాలో ఎస్సీ, ఎస్టీ ఉద్యోగుల సమస్యలపై చర్చించారు. బీఎస్ఎన్ఎల్ ఎస్సీ, ఎస్టీ ఉద్యోగుల ప్రమోషన్స్ విషయంలో రిజర్వేషన్ తీసివేయడం రాజ్యాంగ విరుద్ధమని, రాజ్యాంగంలో పొందుపరచిన హక్కులను కాలరాస్తూ ఉన్నతాధికారులు అణిచివేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లాలో రోస్టర్ పాయింట్ క్రమబద్ధీకరణ చేయాలని డిమాండ్ చేశారు. జిల్లాలో ఎస్సీ, ఎస్టీ ఉద్యోగుల హక్కులకు భంగం వాటిల్లకుండా చూడాల్సిన బాధ్యత జీఎం బి.చంద్రసేన పై ఉందని గుర్తు చేశారు. దేశవ్యాప్తంగా ఎస్సీ, ఎస్టీ ఉద్యోగుల ప్రమోషన్స్ సమస్యపై జరగబోయే ఆందోళనలో ఎస్సీ, ఎస్టీ ఉద్యోగులందరూ విధిగా భాగస్వాములు కావాలని సమావేశం తీర్మానించింది. సమావేశం అనంతరం నూతన సంవత్సరం సందర్భంగా బీఎస్ఎన్ఎల్ ఎస్సీ, ఎస్టీ ఉద్యోగుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఎస్సీ, ఎస్టీ ఉద్యోగులు జీఎం బి.చంద్రసేన కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు చెబుతూ జిల్లాలో ఎస్సీ, ఎస్టీ ఉద్యోగుల సమస్యలను వివరించారు. కార్యక్రమంలో కొండమూరి ప్రకాష్, యరిశర్ల సుబ్రహ్మణ్యం, దాసరి ఆశీర్వాదం, వనమాల హరిబాబు, టి.రవికుమార్, ఎ.రాఘవయ్య, చెరుకూరి శామ్యూల్ జాన్, పి.ఆరోగ్యం, ఎస్.శ్రీనివాసరావు, వై.సుబ్బ నరసయ్య తదితరులు పాల్గొన్నారు.



బీఎస్ఎన్ఎల్ జీఎంకు శుభాకాంక్షలు తెలుపుతున్న ఉద్యోగులు

ఏరువాక కేంద్రం పునరుద్ధరించాలి

ఒంగోలు టూటౌన్: ప్రభుత్వం ఇటీవల మంగళం పాడిన జిల్లా ఏరువాక కేంద్రానికి (వ్యవసాయ సాంకేతిక శిక్షణ కేంద్రం)ను తిరిగి పునరుద్ధరించాలని జిల్లా రైతులు, ఆత్మ ఎఫ్ఐఏసీ చైర్మన్ మండవ శ్రీనివాసరావు సోమవారం ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని కోరారు. జిల్లా కేంద్రం పరిధిలో ఉండి వేల మంది రైతులకు వ్యవసాయ సలహాలు, సూచనలు, రైతులకు శిక్షణలు అందిస్తూ వస్తున్న ఈ కేంద్రాన్ని దర్శిలో ఉన్న కృషి విజ్ఞాన కేంద్రంలో కలిపేయడం వలన జిల్లా చుట్టు పక్కల రైతులు వ్యవసాయ సాంకేతిక సేవలకు దూరమయ్యారని తెలిపారు. ప్రస్తుతం రైతులకు ఏ సమస్య వచ్చినా ఎవరిని అడగాలో తెలియక ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఆచార్య వ్యవసాయ విశ్వవిద్యాలయం వైస్ చాన్సలర్ ముఖ్యమంత్రికి ఇచ్చిన నివేదిక వలన జిల్లాలో ఏరువాక కేంద్రాన్ని కేవీకేలో విలీనం చేయాల్సి వచ్చిందని తెలిపారు. మంగళవారం నుంచి జరగనున్న జన్మభూమి సభల్లో జిల్లా ఏరువాక కేంద్రం పునరుద్ధరణపై అధికారులకు వినతి పత్రాలు ఇవ్వాలని పిలుపునిచ్చారు. ప్రతి గ్రామంలో జరిగే జన్మభూమి గ్రామ సభలో స్థానిక రైతులు తప్పని సరిగా జిల్లా కేంద్రంలో ఏరువాక కేంద్రాన్ని తిరిగి పునరుద్ధరించాలని విజ్ఞప్తి చేయాలని అధికారులను కోరాలన్నారు.

ఘనంగా సప్త రుషి పూజ

ఒంగోలు కల్చరల్:

స్థానిక సంతపేట సాయి మందిరంలో కాశీవిశ్వేశ్వరస్వామి ఆలయంలో సోమవారం రాత్రి మఠంపల్లి దక్షిణామూర్తి ఆధ్వర్యంలో సప్త రుషి పూజతో పాటు సహస్రదీపాలంకరణ సేవ కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఐటీఓ-1 ఏలూరి వెంకట్రావు ముఖ్యఅతిథిగా పాల్గొని పూజలు చేశారు. ఆలయంలో నూతనంగా ఏర్పాటు చేసిన గంటను ఆవిష్కరించారు. స్వాతి పైప్స్ అధినేత కవర్తపు శ్రీనివాసరావు, మందిర నిర్వాహకులు ఎ.చెంచలరావు తదితరులు పాల్గొని పర్యవేక్షించారు. భక్తులకు ప్రసాదాలను అందజేశారు.



గంటను ప్రారంభిస్తున్న ఏలూరి వెంకట్రావు దంపతులు

జాతీయ స్థాయి అండర్-16 టెన్నిస్ పోటీలు ప్రారంభం

కావలి: కావలిలోని విశ్వోదయ విద్యాసంస్థలకు చెందిన విట్స్, వెక్ ఇంజినీరింగ్ కళాశాలల ఆధ్వర్యంలో శనివారం జాతీయస్థాయి అండర్-16 టెన్నిస్ పోటీలు ప్రారంభమయ్యాయి. స్థానిక విట్స్ ఇంజినీరింగ్ కళాశాల ప్రాంగణంలో టోర్నమెంట్ నిర్వహిస్తున్నారు. 14 రాష్ట్రాలకు చెందిన 128 మంది బాలురు, బాలిక క్రీడాకారులు పాల్గొన్నారు. ఈ నెల 6వ తేదీ వరకు జరిగే పోటీల్లో టెన్నిస్ క్రీడాకారులకు పాయింట్లు లభ్యమవుతాయి. ర్యాంకింగ్ కోసం అవసరమైన పాయింట్లు కావాలంటే ఇండియా టెన్నిస్‌అసోసియేషన్(ఐటీఏ-ఐటా) గుర్తించిన దేశంలోని టోర్నమెంట్‌లలో విధిగా ఆడాలి. దేశ వ్యాప్తంగా ఐటా గుర్తింపు కేవలం ఆరు టోర్నమెంట్లకే ఇచ్చింది. అందులో కావలి విశ్వోదయ ఇంజినీరింగ్ విద్యా సంస్థలు నిర్వహించే టోర్నమెంట్ కూడా ఒకటి కావడం గమనార్హం.

నేడు ఐఎంఏ ఆధ్వర్యంలో బ్లాక్ డే

ఒంగోలు సెంట్రల్: జాతీయ వైద్య కమిషన్ బిల్లుకు వ్యతిరేకంగా నేడు ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మంగళవారం బ్లాక్‌డేగా నిరసన వ్యక్తం చేస్తున్నట్లు ఐఎంఏ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్.జయశేఖర్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నిరసనలో భాగంగా ఉదయం 6 నుంచి సాయంత్రం 6 గంటల వరకూ వైద్యసేవలను బంద్ చేస్తున్నట్లు చెప్పారు. అత్యవసర సేవలను మినహాయించామన్నారు. అవినీతికి ఎన్ఎంసీ బిల్లు నాంది పలుకుతోందన్నారు. సైన్సిస్ట్ బేస్ పై ప్రశ్నార్థకమైన ఆయుష్ వైద్యులకు ఏ పరీక్ష లేకుండా అల్లోపతిలో రిజిస్టర్ వంటి ప్రక్రియ ప్రభుత్వానికి మతిభ్రమించి చేస్తున్నదేనన్నారు. బ్రిడ్జ్ కోర్సుల పేరుతో అర్హతలేని వారితో ప్రజల ఆరోగ్యంపై ప్రభుత్వం చెలగాటమాడుతోందన్నారు. ఆర్ఎంపీలు, పీఎంపీలకు శిక్షణ అంటూ ప్రజల ఆరోగ్యాన్ని ప్రభుత్వం పణంగా పెడుతోందన్నారు. ప్రభుత్వ రంగంలో కనీస మౌలిక సదుపాయాలు కల్పించకుండా, వైద్యులను దోషులుగా నిలబెట్టే ప్రయత్నం చేస్తోందన్నారు. దేశ ఆరోగ్య విధానాల రూపకల్పనలో ఐఎంఏలను భాగస్వాములుగా చేయాలన్నారు. ఆరోగ్య విధానాల రూపకల్పనలో బ్యూరోక్రాట్ల పాత్రను నామమాత్రం చేయాలన్నారు. ఆల్ ఇండియా వైద్య సర్వీసు కేడర్‌ను ప్రతిపాదించిన బోర్ కమిటీ సిఫార్సులను ఆమోదించాలన్నారు.

చలువాది జయరాం మృతి తీరని లోటు



ఒంగోలు కల్చరల్: సామాజిక సేవలో తన కంటూ ఒక ప్రత్యేక గుర్తింపు సాధించుకుని పలు సంస్థల సేవా కార్యక్రమాలకు చేదోడు వాదోడుగా నిలిచిన చలువాది జయరాం (58) సోమవారం స్థానిక స్వగృహంలో మృతి చెందారు. ఆయనకు భార్యతో పాటు ఇద్దరు కుమారులు ఉన్నారు. జయరాం కొన్ని సినిమాలలో నటించారు. వాసవీ క్లబ్, లయన్స్ క్లబ్‌తో పాటు పలు సేవా సంస్థల కార్యక్రమాలకు చేయూతనందించారు. జిల్లా ఐ, బ్లడ్ డొనేషన్ చైర్మన్‌గా వ్యవహరించారు. పలువురిని నేత్ర దానం, రక్తదానం చేసేలా ప్రోత్సహించారు. పలు సేవా పురస్కారాలు అందుకున్నారు. జయరాం మృతి సామాజిక సేవారంగానికి, సంస్థలకు తీరని లోటని పలు సేవా సంస్థళ, సాహిత్యసంస్థల ప్రతినిధులు నివాళులర్పించారు. ఆంధ్రప్రదేశ్ ప్రజానాట్యమండలి గౌరవ అధ్యక్షుడు నల్లూరి వెంకటేశ్వర్లు, సయ్యద్ ఇస్మాయిల్, కుర్రా ప్రసాదబాబు తదితరులు ఆయన భౌతిక కాయాన్ని సందర్శించి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సంతాపం తెలిపారు. ఎంతోమందిని నేత్రదానానికి ప్రేరేపించిన చలువాది జయరాం మృతి చెందడంతో కుటుంబసభ్యులు ఆయన నేత్రాలను దానం చేసి జయరాం ఆదర్శానికి బాసటగా నిలిచారు. చలువాది జయరాం అంత్యక్రియలు మంగళవారం జరుగుతాయని కుటుంబసభ్యులు తెలిపారు.

నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ

ఒంగోలు టూటౌన్: ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ నాల్గవ తరగతి ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో రూపొందించిన నూతన క్యాలెండర్‌ను జిల్లా పరిషత్ అధ్యక్షుడు ఈదర హరిబాబు సోమవారం ఆవిష్కరించారు. ర్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు వై. పోలయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి టి.విజయకుమార్, ఈసీ మెంబర్ ఎం.తిమోతి, జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి కె. లక్ష్మి, సునీత, కో–ఆప్షన్ మెంబర్లు, ట్రెజరర్, కేవీ రమణారెడ్డి, టి. ఐజెక్, శ్రీను, కోటేశ్వరరావు పాల్గొన్నారు.

ఒంగోలు: ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘం (ఆపస్)డైరీని ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్‌రావు సోమవారం తన నివాసంలో ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఆపస్ రాష్ట్ర కోశాధికారి సీహెచ్ శ్రావణ్‌కుమార్, జిల్లా బాధ్యులు జి.లక్ష్మీనారాయణ, కె.మల్లికార్జున, టి.దిలీప్‌చక్రవర్తి, జి.ప్రతాప్ పాల్గొన్నారు.

ఒంగోలు: క్విస్ విద్యాసంస్థల నూతన క్యాలెండర్‌ను క్విస్ విద్యాసంస్థల అధ్యక్షుడు నిడమానూరి నాగేశ్వరరావు సోమవారం ఆవిష్కరించారు.



కలెక్టర్‌కు శుభాకాంక్షలు తెలుపుతున్న జేసీ, ఎస్పీ, ఎమ్మెల్సీ మాగుంట తదితరులు



జిల్లా పరిషత్ చైర్మన్‌కు శుభాకాంక్షలు తెలుపుతున్న పీఈటీ జిల్లా సంఘ నేతలు



ఎమ్మెల్సీబలరాంకు శుభాకాంక్షలు తెలుపుతున్న కమిషనర్



బ్రిలియంట్ ఎడ్యుకేషన్ సెంటర్‌లో..

హ్యాపీ న్యూ ఇయర్



ఉప్పర సంఘం క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న బాలినేని



పద్మశాలియ సంఘం క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న ఎంపీ



బాలినేనికిశ ుభాకాంక్షలు తెలుపుతున్న బుర్రా, ఐవీరెడ్డి, యడం బాలాజీ, పిడతల తదితరులు

పార్టీ గెలుపునకు కలిసికట్టుగా పనిచేద్దాం



కేక్ కట్ చేస్తున్న బాలినేని

ఒంగోలు వన్‌టౌన్: రానున్న ఎన్నికల్లో వైఎస్సార్ సీపీ విజయం సాధించేందుకు కార్యకర్తలంతా కలిసికట్టుగా పనిచేయాలని మాజీ మంత్రి, వైఎస్సార్ సీపీ ఒంగోలు పార్లమెంట్ అధ్యక్షుడు బాలినేని శ్రీనివాసరెడ్డి పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ముక్తినూతలపాడులో పార్టీ మండలం కన్వీనర్ రాయపాటి అంకయ్య నాయకత్వంలో నూతన సంవత్సర వేడుకలు నిర్వహించారు. తొలుత గ్రామంలోని రచ్చబండ సెంటర్‌లోని వైఎస్సార్ విగ్రహం వరకు యువకులు బైక్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం చర్చిలో ప్రార్థనలు చేశారు. రాయపాటి పిచ్చయ్య, వెంకటేశ్వర్లు, ప్రవీణ్, ముసలయ్య, తిమోతి, నరేంద్ర వినోద్, తోకల నాగార్జున, కొమ్ము నాగరాజు, కిషోర్ పాల్గొన్నారు.

డ్యాన్స్..డ్యాన్స్..





ఒంగోలు కల్చరల్: నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని కందుకూరి రాజశేఖర్ ఆధ్వర్యంలో సోమవారం రాత్రి స్థానిక సీవీఎన్ రీడింగ్ రూమ్‌లో స్టేట్ వైడ్ మెగా సూపర్ డ్యాన్స్ పోటీలను ఘనంగా నిర్వహించారు. శాస్త్రీయ, జానపద, పాశ్చాత్య నృత్యప్రదర్శనలతో కళాకారులు అలరించారు. వైఎస్సార్‌సీపీ పార్లమెంట్ అధ్యక్షుడు, మాజీ మంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని నిర్వాహకులను అభినందించారు. అనంతరం వికలాంగులకు దుస్తులు ప్రదానం చేశారు. మార్టూరుకు చెందిన ఆర్‌వీ రమణమూర్తి ఎన్‌టీఆర్ ఆహార్యంతో, అభినయంతో అలరించారు.

Why is the right kidney lower than..



P. Neelakantaiah

School Assistant,
ZPHS, Kammakandriga,
Chittoor.

10th Class Special
Biology (EM)

Excretion - The wastage disposing system

Chemical reactions occur in the cells of living organisms all the time to carry out the life process. The sum of these reactions is called 'Metabolism'. Metabolism produces useful products as well as toxic by-products. These toxic substances have to be removed as they are harmful if allowed to accumulate. The removal of metabolic waste products from the body of an organism is known as 'Excretion'.

The major excretion products are CO_2, excess water and Nitrogen compounds like ammonia, urea, uric acid etc.

Keywords

Afferent arteriole: After entering the kidney, the renal artery divides and enters into each nephron as afferent arteriole and forms glomerulus.

Anticoagulant: The biochemical substance which prevents blood clotting is called 'anticoagulant'.

Alkaloid: These are nitrogenous by products and poisonous biochemicals stored in different parts of the plants.

Creatinine: This is one of the organic substances present in the urine along with other substances.

Calyces: In the medulla of kidney there are inverted pyramids. The broad end of each pyramid is branched. It appears like sepals of a flower and is called 'calyces'.

Dialyser: The apparatus through which blood is purified undercontrolled conditions. This is used for the patients who suffer from kidney damage.

Efferent arteriole: The arteriole of renal artery which is coming out of glomerulus is called 'efferent arteriole'.

Haemodialysis: The process of purifying the blood of a person with damaged kidneys by a dialysis machine is called 'haemodialysis'.

Micturition: Elimination or excretion of urine from urinary bladder is called 'micturition'. This is due to action of sphincter muscles in the bladder.

Podocyte cells: A single layer of squamous epithelial cells lining the glomerulus in Bowman's capsule.

Urochrome: The coloured pigment which gives amber colour to the urine.

Dializing fluid: The fluid present in the dialyzer apparatus of dialysis process. Nitrogenous wastes are absent in dialyzing fluids. So it can help to remove nitrogenous wastes from the blood easily there by purifying the blood.

Hilus: The concaved structure or a fissure present in the inner side of the kidney is know as Hilus. It is the point for the entry of a renal artery and exit of renal vein and ureter.

Hypertonic urine: The primary urine from which 75% of water content is removed in the PCT is called 'hypertonic urine'. In the presence of vasopressin the reabsorption of water takes place.

Metabolic activities: Anabolic and Catabolic activities are collectively called as metabolic activities.

Malpighian body: It is the main part of nephron. It comprises of Bowman's capsule and Glomerulus.

Primary urine: Filtrate from the glomerulus is called 'primary urine' which is almost equal to blood in chemical composition except the presence of blood cells.

Renal vein: It carries deoxygenated blood.

Tubular reabsorption: The peritubular capillaries around PCT reabsord the useful components of primary urine such as Glucose, Amino acids, Vitamin C, Potassium, Calcium, Sodium chlorides and 75% of water.

Urinary bladder: It is a median, pear shaped and distensible sac present in the pelvic part of the abdomen, It stores 300-800 ml of urine temporarily.

Vasopressin: It is the hormone (hormone secreted by pituitary). It is secreted only when concentrated urine is to be passed out.

Important Questions&Answers

1. Why is the right kidney lower than the left kidney?

A. The right kidney is lower than the left kidney due to the presence of the largest digestive gland liver on the right side.

2. Write the excretory organs for the following animals.

a) Annelida *b) Echinodermata*
c) Protozoa *d) Arthropoda*

A. a) Annelida-Nephridia
b) Echinodermata-Water vascular system.
c) Protozoa-Simple diffusion
d) Arthropoda - Green glands, Malpighian tubules

3. Distinguish between primary and secondary metabolites.

Primary metabolites

i) The bio-chemical substances which are required for normal growth and development are called 'primary metabolites'.
ii) Carbohydrates, fats and proteins are the example of primary metabolites.

Secondary metabolites

i) The biochemical substances which are not required for growth and development are called 'secondary metabolites'.
ii) Alkaloids, tannins, resins, gums, latex etc., are the examples of secondary metabolites.

4. Name different excretory organs in human body and excretory material generated by them.

A. Excretory organs in human body and excretory materials generated by them are:

Excretory organs	Excretory material, generated
Kidneys	Urine
Skin	Sweat
Lungs	CO_2 and water
Liver	Bile pigments (Bilirubin and Biliverdin)
Intestine	Excess salts of calcium, magnesium and iron
Mouth	Small amount of nitrogenous wastes through saliva
Eyes	Small amounts of nitrogenous wastes


5. In winter season excessive repeated urination occurs. Why does it happen?

A. i) In winter season the muscles contract to cope up with cold.
ii) As a result the body produces more that heat to regulated the body temperature.
iii) That means the rate of metabolic activities increases and more urine is produced.
iv) Due to cool atmosphere, the sweat production is also reduced.
v) Therefore as it is the only way to excrete excess water salt in winter season excessive repeated urination occurs.

6. Observe the diagram and describe the process of dialysis.

A. i) Dialysis machine is used to filter the blood of a person when both kidneys are damaged. The process is called 'haemodialysis'.
ii) In this process blood is taken out from the main artery, mixed with an anticoagulant, such as heparin, and then pumped into the apparatus called dialyzer.

Haemodialysis



iii) In this apparatus blood flows through channels or tubes.
iv) These tubes are embedded in the dialyzing fluid.
v) The membrane separates the blood flowing inside the tube and dialyzing, which has the same composition as that of plasma, except the nitrogenous wastes.
vi) As nitrogenous wastes are absent in dialyzing fluids, these substances from the blood move out freely, there by cleaning the blood of its wastes.
vii) This process is called 'dialysis'.

7. Analyse the following information and answer the questions.

Alkaloids	Part of plant	Uses
Quinine	Bark	Anti malarial drug
Nicotine	Leaves	Insecticide
Morphine	Fruits	Pain killer, sedative
Caffeine	Seeds	Central Nervous System stimulant
Pyrethroids	Flowers	Insecticides
Scopolamine	Fruits, flowers	Sedative

i) Which parts of the plants are used as alkaloids?

A. Bark, leaves, flowers, seeds, stem etc.

ii) What are the alkaloids which are used to control the diseases that occur in plants?

A. Nicotine and Pyrethroids.

iii) Name the parts of the plant from which we get alkaloids used as sedative

A. Fruits and flowers

iv) Name the alkaloid which is used to prevent malaria.

A. Quinine

'కలిమిగల లోభికన్నను విలసితముగ పేద మేలు..'



డాక్టర్ పి.వి.సుబ్బారావు
సబ్జెక్టు నిపుణులు

ఏపీ టెట్
తెలుగు
ప్రత్యేకం

మాదిరి ప్రశ్నలు

1. 'స్వాతంత్ర్యపు జెండా' గేయ రచయిత ఎవరు?
1) వేదుల సత్యనారాయణ శాస్త్రి
2) దేవులపల్లి కృష్ణశాస్త్రి
3) శంకరంబాడి సుందరాచార్య
4) గరిమెళ్ల సత్యనారాయణ

2. కింది వాటిలో దేవులపల్లి కృష్ణశాస్త్రి రచన కానిది ఏది?
1) కృష్ణపక్షం 2) ఊర్వశి
3) ప్రవాసం 4) రుద్రవీణ

3. 'జారిన గుండె' పాఠ్యభాగ రచయిత?
1) మధురాంతకం నరేంద్ర
2) మధురాంతకం రాజారాం
3) శాంతి నారాయణ
4) మధురాంతకం మహేంద్ర

4. 'జారిన గుండె' పాఠ్యభాగం ఏ జిల్లా మాండలికంలో ఉంది?
1) నెల్లూరు 2) కడప
3) చిత్తూరు 4) గుంటూరు

5. సుమతీ శతకకర్త ఎవరు?
1) సోమన 2) బద్దెన
3) మారన 4) మంచెన

6. సుమతీ శతక పద్యాలు ఏ ఛందస్సులో ఉన్నాయి?
1) తేటగీతి 2) ఆటవెలది
3) చంపకమాల 4) కందం

7. 'ఒరులేయవి యొనరించిన
నరవర! యప్రియము తనమనంబునకగు తా
నొరులకు నవిసేయకునికి
పరాయణము పరమధర్మ పథంబులకెల్లన్'
ఈ నీతిపద్యం రచయిత ఎవరు?
1) బద్దెన 2) తిక్కన
3) వేమన 4) ఎర్రన

8. 'మ్రోగిన గంటలు' పాఠ్యభాగ రచయిత?
1) గురజాడ 2) కృష్ణశాస్త్రి
3) కరుణశ్రీ 4) స్మార్తశ్రీ

9. కరుణశ్రీ అసలు పేరు?
1) జంధ్యాల శంకరశాస్త్రి
2) జంధ్యాల జయకృష్ణశాస్త్రి
3) జంధ్యాల రామశాస్త్రి
4) జంధ్యాల పాపయ్యశాస్త్రి

10. ఆరుద్ర అసలు పేరు?
1) భాగవతుల శంకరశాస్త్రి
2) భాగవతుల సదానంద శాస్త్రి
3) భాగవతుల సదాశివశంకర శాస్త్రి
4) భాగవతుల పూర్ణానంద శాస్త్రి

11. ఆరుద్ర రచించిన త్వమేవాహం, కూనలమ్మ పదాలు వరుసగా ఏయే ప్రక్రియలకు చెందినవి?
1) పద్యకావ్యం, గేయకావ్యం
2) గేయకావ్యం, పద కవిత్వం
3) గేయకావ్యం, వచన కవిత
4) వచన కావ్యం, పద్య కవిత

12. ఆరుద్రకు ఆంధ్ర విశ్వవిద్యాలయం ప్రదానం చేసిన బిరుదు?
1) డాక్టరేట్ 2) డి. లిట్.
3) కళాప్రపూర్ణ 4) సర్వ కళావిశారద

13. 'కుసుమోపదేశం' పాఠ్యభాగ రచయిత?
1) దాశరథి కృష్ణమాచార్యులు
2) వానమామలై వరదాచార్యులు
3) కాళోజీ నారాయణ రావు
4) కరుణశ్రీ

14. కింది వాటిలో వానమామలై వరదాచార్యుల బిరుదు ఏది?
1) అభినవ పోతన 2) అభినవ కాళిదాసు
3) మధురకవి 4) పైవన్నీ

15. వానమామలై వరదాచార్యుల రచనలు 'పోతన చరిత్రం' 'రైతుబిడ్డ' వరుసగా ఏయే ప్రక్రియలకు చెందినవి?
1) పద్యకావ్యం, బుర్రకథ
2) గేయకావ్యం, పద్యకావ్యం
3) వచన కావ్యం, బుర్రకథ
4) పద్యకావ్యం, హరికథ

16. 'గువ్వల చెన్న శతకం' పద్యాలు ఏ ఛందస్సుల్లో ఉన్నాయి?
1) తేటగీతి 2) ఆటవెలది
3) ఉత్పలమాల 4) కందం

17. 'సుభాషిత రత్నావళి' శతక రచయిత?
1) ఎలకూచి బాలసరస్వతి
2) ఏనుగు లక్ష్మణకవి 3) చిన్నయసూరి
4) వీరేశలింగం పంతులు

18. 'కలిమిగల లోభికన్నను
విలసితముగ పేద మేలు వితరణి యైనన్..'
అనే పద్యపాదాలు ఏ శతకం లోనివి?
1) వేమన 2) సుమతి
3) గువ్వల చెన్న శతకం
4) కుమారి శతకం

19. జాషువా రచించిన 'శిల్పి' పాఠ్యభాగం ఖండకావ్యంలోని ఏ భాగం నుంచి గ్రహించారు?
1) రెండో భాగం 2) మూడో భాగం
3) ఐదో భాగం 4) మొదటి భాగం

20. 'అతిథి మర్యాద' పాఠ్యభాగ రచయిత?
1) కరుణశ్రీ 2) ఉషశ్రీ
3) స్మితశ్రీ 4) హితశ్రీ

21. ఉషశ్రీ పూర్తిపేరు?
1) చామర్తి కనకయ్య
2) పురాణపండ మల్లయ్యశాస్త్రి
3) పురాణపండ సూర్యప్రకాశ దీక్షితులు
4) పురాణం సుబ్రహ్మణ్య శర్మ

22. నరసింహ శతకకర్త ఎవరు?
1) మారద వెంకయ్య
2) శేషప్ప కవి
3) గోగులపాటి కూర్మనాథ కవి
4) ఉత్పల సత్యనారాయణాచార్యులు

23. నరసింహ శతకంలో పద్యాలు ఏ ఛందస్సులో ఉన్నాయి?
1) ఉత్పలమాల 2) చంపకమాల
3) సీసం 4) కందం

24. 'పత్రికొకటియున్న పదివేల సైన్యమూ
పత్రికొక్కటున్న మిత్రకోటి..'
అని చెప్పిన శతకకర్త?
1) వేమన 2) బద్దెన
3) నార్ల వెంకటేశ్వరరావు
4) గువ్వల చెన్నడు

25. సభారంజన శతకకర్త ఎవరు?
1) నార్ల వెంకటేశ్వరరావు
2) ఏలూరుపాటి అనంతరామయ్య
3) పక్కి వెంకట నరసయ్య
4) గుండవరపు లక్ష్మీనారాయణ

26. 'సభారంజక శతకం' ఏ ఛందస్సులో ఉంది?
1) తేటగీతి 2) కందం
3) ఆటవెలది 4) చంపకమాల

27. 'మిత్ర సాహస్రి' శతక కర్త?
1) మారద వెంకయ్య
2) కంచర్ల గోపన్న
3) నార్ల వెంకటేశ్వరరావు
4) కొండూరి వీర రాఘవాచార్యులు

28. 'మిత్ర సాహస్రి' శతకం ఏ ఛందస్సులో ఉంది?
1) కందం 2) ఉత్పలమాల
3) ఆటవెలది 4) సీసం

29. 'చదువు జీర్ణమైన స్వాంతంబు పండును
తిండి జీర్ణమైన నిండు బలము..'
ఈ పాదాలు ఏ శతకం లోనివి?
1) భాస్కర శతకం 2) వెంకటేశ శతకం
3) సభారంజన శతకం
4) మిత్ర సాహస్రి శతకం

30. నండూరి సుబ్బారావు రచించిన 'హద్దులు–హద్దులు' పాఠ్యభాగం ఏ ప్రక్రియకు చెందింది?
1) కథానిక 2) నాటిక
3) నాటకం 4) గల్పిక

31. శ్రీశ్రీ 'ప్రతిజ్ఞ' ఖండికను ఏ గ్రంథం నుంచి గ్రహించారు?
1) ఖడ్గసృష్టి 2) మరో ప్రస్థానం
3) మహా ప్రస్థానం 4) సిప్రాలి

32. మార్క్సిస్టు ప్రణాళిక ఆధారంగా శ్రీశ్రీ రచించిన గేయం ఏది?
1) జయభేరి 2) ప్రతిజ్ఞ
3) నవ కవిత 4) దేశ చరిత్రలు

33. 'మానవుడే నా సంగీతం– మనుష్యుడే నా సంగీతం' అని పలికిన ఆధునిక కవి?
1) దాశరథి 2) సినారె
3) శ్రీశ్రీ 4) ఆరుద్ర

34. శ్రీశ్రీ 'చైతన్య స్రవంతి పద్ధతి'ని ఏ రచనలో ప్రవేశపెట్టాడు?
1) రేడియో నాటికలు
2) కార్టూన్ కవితలు 3) సిప్రాలి
4) చరమరాత్రి కథలు

35. 'గులాబీ అత్తరు' కథానిక రచయిత ఎవరు?
1) శ్రీపాద సుబ్రహ్మణ్య శాస్త్రి
2) వేలూరి శివరామశాస్త్రి
3) మాడపాటి హనుమంతరావు
4) మునిమాణిక్యం నరసింహారావు

36. 'ప్రకృతి ఒడిలో' పాఠ్యభాగ రచయిత?
1) ఎ.బి.కె. ప్రసాద్
2) నార్ల వెంకటేశ్వరరావు
3) కొడవటిగంటి కుటుంబరావు
4) నండూరి రామ్మోహనరావు

37. 'సందేశం' పాఠ్యభాగ రచయిత ఎవరు?
1) దాశరథి 2) బోయి భీమన్న
3) జాషువా 4) ఎస్.టి. జ్ఞానానంద కవి

38. 'కూలీ నుంచి కళాప్రపూర్ణ వరకు' అనే స్వీయ చరిత్ర ఎవరిది?
1) బోయి భీమన్న
2) తుమ్మల సీతారామమూర్తి
3) ఎస్.టి. జ్ఞానానంద కవి
4) జాషువా

39. కింది వాటిలో జ్ఞానానంద కవి రచన కానిది?
1) దీనబంధు శతకం 2) ఆమ్రపాలి
3) పాంచజన్యం 4) క్రీస్తు చరిత్ర

40. 'ఎందుకు పారేస్తా నాన్నా!' పాఠ్యభాగ రచయిత ఎవరు?
1) కాశీపట్నం రామారావు
2) చాగంటి సోమయాజులు
3) అట్టాడ అప్పలనాయుడు
4) మునిమాణిక్యం నరసింహారావు

41. చాగంటి సోమయాజులు కథల్లో సామాజిక చిత్రీకరణ ఉన్న కథ ఏది?
1) కుంకుడాకు 2) ఎంపు
3) భల్లూక స్వప్నం 4) పైవన్నీ

42. 'కళింగ కథానికలు' సంపాదకులు ఎవరు?
1) కాళీపట్నం రామారావు
2) చాగంటి సోమయాజులు
3) అట్టాడ అప్పలనాయుడు
4) గెంటాడ గౌరినాయుడు

43. 'ప్రకటన' పాఠ్యభాగాన్ని తిలక్ రచించిన ఏ గ్రంథం నుంచి గ్రహించారు?
1) గోరువంకలు 2) తిలక్ కథలు
3) అమృతం కురిసిన రాత్రి
4) తిలక్ నాటికలు

44. తిలక్ రచనలు 'అమృతం కురిసిన రాత్రి' 'సుశీల పెళ్లి' వరుసగా ఏ ప్రక్రియలకు చెందినవి?
1) పద్యకావ్యం, కథానిక
2) వచన కవిత్వం, నాటిక
3) గేయకావ్యం, కథానిక
4) ఖండకావ్యం, నాటకం

45. తిలక్ 'అమృతం కురిసిన రాత్రి' కవితా సంపుటికి లభించిన సాహితీ పురస్కారం?
1) మూర్తిదేవీ పురస్కారం
2) కబీర్ సమ్మాన్ పురస్కారం
3) కేంద్ర సాహిత్య అకాడమీ పురస్కారం
4) జ్ఞానపీఠ్ పురస్కారం

46. 'ఆలోచనం' పాఠ్యభాగం దాశరథి రచించిన ఏ గ్రంథం లోనిది?
1) ఆలోచనాలోచనం 2) అగ్నిధార
3) మహాంధ్రోదయం 4) రుద్రవీణ

47. దాశరథి రచించిన ఏ గ్రంథానికి 'కేంద్ర సాహిత్య అకాడమీ' పురస్కారం లభించింది?
1) కవితా పుష్పకం 2) రుద్రవీణ
3) తిమిరంతో సమరం 4) పునర్నవం

48. ఆంధ్రప్రదేశ్ చివరి ఆస్థాన కవి ఎవరు?
1) విశ్వనాథ సత్యనారాయణ
2) చెళ్లపిళ్ల వెంకటశాస్త్రి
3) శ్రీపాద కృష్ణమూర్తి శాస్త్రి
4) దాశరథి

49. 'కరపత్రం' పాఠ్యభాగ మూల రచయిత?
1) ఆచార్య జి. నాగయ్య
2) ఆచార్య గల్లా చలపతి
3) ఆచార్య పేట శ్రీనివాసులు రెడ్డి
4) ఆచార్య రాచపాలెం చంద్రశేఖర రెడ్డి

50. తిక్కన 'నిర్వచనోత్తర రామాయణం' ఏ కోవకు చెందిన కావ్యం?
1) చంపూ కావ్యం 2) గద్య కావ్యం
3) ద్విపద కావ్యం 4) పద్య కావ్యం

51. సర్వేశ్వర శతకకర్త ఎవరు?
1) పాల్కురికి సోమనాథుడు
2) యథావాక్కుల అన్నమయ్య
3) కరుణశ్రీ 4) మారద వెంకయ్య

52. 'రంగదరాతిభంగ, ఖగరాజతురంగ విపత్పరంగ పరోత్తుంగ' అనే పద్య పాదం ఏ శతకం లోనిది?
1) భాస్కర శతకం 2) శ్రీభర్గ శతకం
3) దాశరథి శతకం 4) రాజశేఖర శతకం

53. 'రామదాసు'గా పేరొందిన శతకకర్త?
1) మారద వెంకయ్య
2) యథావాక్కుల అన్నమయ్య
3) తాళ్లపాక పెద తిరుమలాచార్యులు
4) కంచర్ల గోపన్న

54. రాజశేఖర శతకకర్త ఎవరు?
1) బమ్మెర పోతన 2) ధూర్జటి
3) సత్యవోలు సుందర కవి
4) అయ్యలరాజు రామభద్రుడు

55. శ్రీభర్గ శతకకర్త ఎవరు?
1) కూచిమంచి తిమ్మకవి
2) పోతన 3) పాల్కురికి సోమన
4) ధూర్జటి

56. 'గాజుం బూస యనర్ఘ రత్నమగునా? కాకంబు రాయంచ యౌనా?' అనే పద్యపాదం ఏ శతకం లోనిది?
1) సుమతి శతకం 2) రాజశేఖర శతకం
3) శ్రీభర్గ శతకం 4) సర్వేశ్వర శతకం

57. 'ఆడిన మాట' పాఠ్యభాగం ఏ గ్రంథం లోనిది?
1) హరిశ్చంద్రోపాఖ్యానం
2) భోజరాజీయం 3) శివతాండవం
4) ఆంధ్రావళి

58. అనంతామాత్యుడు రచించిన 'భోజరాజీయం' 'రసాభరణం' వరుసగా ఏయే ప్రక్రియలకు చెందిన గ్రంథాలు?
1) కథాకావ్యం, ఛందోగ్రంథం
2) నీతిశాస్త్ర గ్రంథం, అలంకార శాస్త్ర గ్రంథం
3) కథాకావ్యం, అలంకార శాస్త్ర గ్రంథం
4) గేయకావ్యం, ఛందోగ్రంథం

59. 'స్వభాష' పాఠ్యభాగాన్ని పానుగంటి రచించిన ఏ గ్రంథం నుంచి గ్రహించారు?
1) సాక్షి వ్యాసాలు – రెండో సంపుటి
2) సాక్షి వ్యాసాలు – మూడో సంపుటి
3) సాక్షి వ్యాసాలు – మొదటి సంపుటి
4) సాక్షి వ్యాసాలు – నాలుగో సంపుటి

60. పానుగంటి రచించిన 'సారంగ ధర', 'సాక్షి' వరుసగా ఏయే ప్రక్రియలకు చెందినవి?
1) పద్యకావ్యం, వ్యాస సంపుటి
2) చారిత్రక నాటకం, అధిక్షేప వ్యాస సంపుటి
3) పౌరాణిక నాటకం, గేయ కావ్యం
4) సాంఘిక నాటకం, విమర్శ వ్యాస సంపుటి

సమాధానాలు

1) 2	2) 4	3) 2	4) 3	5) 2
6) 4	7) 2	8) 3	9) 4	10) 3
11) 2	12) 3	13) 2	14) 4	15) 1
16) 4	17) 2	18) 3	19) 4	20) 2
21) 3	22) 2	23) 3	24) 3	25) 2
26) 3	27) 4	28) 3	29) 4	30) 2
31) 3	32) 2	33) 3	34) 4	35) 1
36) 3	37) 4	38) 3	39) 4	40) 2
41) 4	42) 2	43) 3	44) 2	45) 3
46) 2	47) 3	48) 4	49) 2	50) 4
51) 2	52) 3	53) 4	54) 3	55) 1
56) 3	57) 2	58) 3	59) 2	60) 2

ప్రవేశాలు

కామన్ లా అడ్మిషన్ టెస్ట్ - 2018

దేశంలోని ప్రముఖ న్యాయ విశ్వవిద్యాలయాల్లో ప్రవేశాలకు నిర్వహించే 'క్లాట్ – 2018' (కామన్ లా అడ్మిషన్ టెస్ట్)కు అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులు కోరుతోంది.

వివరాలు..

- **అండర్ గ్రాడ్యుయేట్ కోర్సు**
అర్హత: ఇంటర్ లేదా తత్సమానం ఉత్తీర్ణత.
కోర్సు వ్యవధి: ఐదేళ్లు.
- **పోస్ట్‌గ్రాడ్యుయేట్ కోర్సు**
అర్హత: ఎల్.ఎల్.బి. లేదా తత్సమానం ఉత్తీర్ణత.
కోర్సు వ్యవధి: ఏడాది
- **ఆన్‌లైన్ దరఖాస్తుల స్వీకరణకు చివరి తేది:** మార్చి 31.
- **పరీక్ష తేది:** మే 13.

పూర్తి వివరాలకు వెబ్‌సైట్ చూడొచ్చు.
వెబ్‌సైట్: www.clat.ac.in

నాన్నా చెప్పవా

తేనెటీగలు ఎంత దూరం ప్రయాణిస్తాయి?



సృష్టిలో....తమకు కావలసిన వాటి కోసం బాగా శ్రమపడే జీవుల్లో తేనెటీగ కూడా ఒకటి. కొన్ని భౌతిక మరియు రసాయనిక చర్యల సాయంతో తేనెగా మారే పూల మకరందం కోసం ఇవి ప్రతిరోజూ అనేక మైళ్ళ దూరం ప్రయాణిస్తాయి.

తేనెటీగల శరీరంలో 'హనీస్టుమక్' అనబడే ఒక ప్రత్యేకమైన ఉదరం ఉంటుంది. తాము సేకరించే మకరం దాన్ని తేనెటీగలు ఈ భాగంలోనే నిల్వ ఉంచుతాయి. అయితే ఇందులో కేవలం 60–70 మిల్లీగ్రాముల మకరందాన్ని మాత్రమే ఇవి ఉంచుకోగల్గుతాయి. ఈ కొద్దిపాటి మకరందం కోసం ఒక తేనెటీగ 1500 నుంచి 2000 దాకా పూలను సందర్శించాల్సి వస్తుంది. మొత్తానికి ఒక చెంచాడు తేనెను ఉత్పత్తి చేయడం కోసం ఒక తేనెటీగ 4000కు పైగా పూల నుంచి మకరందాన్ని సేకరించాలి. అంటే ఒక కిలో తేనెను ఉత్పత్తి చేసేందుకై తేనెటీగలు ఒక లక్షన్నరకు పైగా పూలను సందర్శించాల్సి ఉంటుంది.


పూల నుంచి మకరందాన్ని సేకరించడం కోసం సాధారణ తేనెటీగలు 2 మైళ్ల దాకాపోతే, పెద్ద తేనెటీగలు 3 మైళ్ల దూరం దాకా పోతాయి. తమ నివాస ప్రాంతం నుండి దశల వారీగా ఇంత దూరం దాకా పోవడం ఒక ఎత్తైతే, ఈ పరిధిలో ఒక పువ్వు నుంచి మరో పువ్వుకి పోవడం ఇంకో ఎత్తు.

కూలీ తేనెటీగలు (సంచార రకాలని) పొద్దున్నే తమ గూటిని వదిలిపెట్టి, సూర్యాస్తమయం అయ్యేదాకా మకరం దాన్ని సేకరిస్తూనే ఉంటాయి. ఈ పద్ధతిలో ఒక్కో తేనెటీగ తన జీవితకాలంలో ఒక టేబుల్‌స్పూన్ అంత తేనెను ఉత్పత్తి చేయగల్గుతుంది.


ఒక్కో తేనెపట్టులో 10వేల నుంచి 90 వేల దాకా తేనెటీగలు వుంటాయి. వీటిలో కూలీ తేనెటీగలు ఒక కిలోగ్రాము తేనె ఉత్పత్తి కోసం తమ జీవిత కాలంలో సుమారు 6.66 లక్షల మైళ్ల దూరం ప్రయాణిస్తాయి. అంటే సుమారు 11లక్షల కిలోమీటర్ల దూరమన్న మాట! అంటే ఈ భూగోళాన్ని భూమధ్యరేఖ మీదుగా సుమారు 25 సార్లు చుట్టి వచ్చినంత దూరమన్న మాట!

అన్నట్లు సాధారణంగా తేనెటీగలు గంటకు 11.6 కి.మీ.ల వేగంతో ప్రయాణించగల్గుతాయి. వేగంగా ప్రయాణించ గలిగే కీటకాలలో వీటిది 10వ స్థానం.


అంకెలు కలపండి రంగులు వేయండి







ఈ రెండు బొమ్మల మధ్య 10 తేడాలు ఉన్నాయి. గుర్తించండి.




చుట్టూ ఉన్న బొమ్మలతో మధ్యలో ఉన్న పజిల్‌ను పూరించండి.



W	I	H	V	V	A	X	R	N	R	Z	G	O	A	L	S	A	Z	Y	F
G	R	B	K	G	Z	T	Y	Z	I	Z	Z	J	Q	C	O	M	P	X	B
M	D	M	B	T	B	K	T	P	X	N	S	L	T	K	C	X	X	W	T
M	I	Q	C	R	A	E	Y	W	E	N	O	Z	J	K	S	K	R	N	H
L	P	D	M	V	X	P	N	Z	J	L	O	V	Z	V	Y	D	Z	Q	G
G	P	E	X	A	X	K	O	Q	N	C	O	U	N	T	D	O	W	N	I
F	V	Z	N	D	S	S	M	B	P	C	Y	W	V	F	T	W	F	B	N
T	R	S	P	S	P	A	R	K	L	E	R	S	H	Q	T	O	J	A	D
P	J	O	L	B	Y	V	M	S	Y	L	N	N	N	R	C	A	F	L	I
Y	L	P	E	N	S	K	R	O	W	E	R	I	F	Z	N	Y	C	L	M
X	J	K	E	B	D	P	P	G	W	B	K	N	J	U	G	J	W	O	J
W	I	S	C	F	S	F	L	D	B	R	G	P	A	J	E	X	A	O	K
Q	S	C	A	O	W	D	J	R	M	A	W	R	T	J	H	Q	H	N	C
F	R	Q	K	J	N	W	P	A	R	T	Y	P	O	P	P	E	R	S	O
K	E	P	A	U	J	F	G	X	M	I	Z	X	R	T	S	X	K	Q	L
V	E	N	R	I	Y	E	E	B	G	O	Q	Y	I	U	P	H	K	Y	C
Y	H	I	S	I	R	E	O	T	J	N	O	I	T	U	L	O	S	E	R
Q	C	S	H	A	P	P	Y	G	T	B	O	U	V	C	D	L	R	Z	G
R	M	Q	G	Q	X	Y	B	N	O	I	S	E	M	A	K	E	R	G	F
N	A	E	N	K	V	K	T	Y	F	H	R	R	A	Y	R	Y	I	A	V

Countdown	Celebration	New Year	Party Poppers
Confetti	Fireworks	Clock	Noisemaker
Midnight	January	Cheers	Resolution
Balloons	Happy	Goals	Sparklers

కింద కొన్ని పదాలు ఉన్నాయి. ఈ పజిల్‌లో ఆ పదాలు ఎక్కడ ఉన్నాయో కనిపెట్టండి చూద్దాం!



selfie with celebrity

'సాక్షి' సెల్ఫీ విత్ సెలబ్రిటీ శీర్షికకు పాఠకులు విశేషంగా స్పందించారు. తమ అభిమాన నటులతో దిగిన ఫొటోలను 'సాక్షి'తో పంచుకున్నారు.


టీవీ నటుడితో పి.మస్తాన్‌రావు, పామూరు


సినీ నటుడు ఆనంద్‌తో సురేంద్రబాబు, చీరాల


నటుడు చైతన్యతో అన్నమయ్య, ఒంగోలు


క్యారెక్టర్ ఆర్టిస్ట్‌తో రవికుమార్




జబర్దస్త్ ఫేమ్స్ చమ్మక్ చంద్ర, రచ్చ రవితో ఆశిఫ్‌బాషా


హాస్య నటుడు ఆలీతో ఉందేల నవీన్‌రెడ్డి, పొదిలి




హైపర్ ఆదితో.. అంజిరెడ్డి, మార్కాపురం, సాయిచరణ్, పవన్ అశ్విన్, చీమకుర్తి


అక్కాయిపాలెం వద్ద ఏర్పాటు చేసిన 121 అడుగుల సాయి స్థూపం

సాయి మహా స్థూపం ఆవిష్కరణ

అక్కాయిపాలెం(వేటపాలెం): అక్కాయిపాలెం వద్ద షిరిడీ సాయి సేవాశ్రమంలో 121 అడుగుల సాయిబాబా మహాస్థూపాన్ని చిత్తూరు లోక్‌అదాలత్ చైర్మన్, రిటైర్డ్ జడ్జి ఎం.లక్ష్మీనారాయణ, ఆశ్రమం అధ్యక్షుడు అమరా రమేష్‌బాబు సంయుక్తంగా సోమవారం ఆవిష్కరించారు. ఆరేళ్ల క్రితం అక్కాయిపాలెం–కఠారిపాలెం రోడ్డులో అమ్ముల సాంబశివరావు ఆధ్వర్యంలో షిరిడీ సాయి సేవాశ్రమం ఏర్పాటు చేశారు. అప్పటి నుంచి అక్కడ ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. 59 అడుగుల సాయికోటి స్థూపం, 62 అడుగుల సాయిబాబా విగ్రహం కలిపి 121 అడుగుల సాయి మహాస్థూపంగా ఏర్పాటు చేశారు. 20వ బ్యాచ్ సాయి సేవకులకు సాంబశివరావు జీవితకాల సాయి దీక్ష ఇచ్చారు. సత్సంగం అనంతరం 3 వేల మంది సేవకులతో సత్యవ్రతాలు నిర్వహించారు. భక్తులు స్థూపంలో సాయినామ లిఖిత పుస్తకాలు వేశారు. 25 వేల మందికి అన్నసంతర్పణ చేశారు. వేడుకల్లో స్థానిక భక్తులు, ఉభయ తెలుగు రాష్ట్రాలు, కేరళ, తమిళనాడు, పశ్చిమ బెంగాల్ రాష్ట్రాల నుంచి సాయి సేవకులు పాల్గొన్నారు.


బాబాను దర్శించుకునేందుకు బారులుదీరిన భక్తులు

హోరాహోరీగా పోలురాధా ఎడ్ల పందేలు


రాష్ట్రస్థాయి ఎడ్ల బలప్రదర్శనలో బండిలాగుతున్న ఎడ్లు


పోటీలను ప్రారంభిస్తున్న ఎమ్మెల్సీ పోతుల సునీత, పాలేటి

చీరాల టౌన్: గ్రామీణ ప్రాంతాల్లో నిర్వహించే ఎడ్ల పందేలు సంస్కృతి సాంప్రదాయాలను ప్రతిబింబిస్తాయని ఎమ్మెల్సీ పోతుల సునీత, మాజీ మంత్రి పాలేటి రామారావు అన్నారు. నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని శ్రీ కృష్ణ యాదవ యూత్ ఆధ్వర్యంలో సోమవారం ఈపూరుపాలెం పంచాయతీ పరిధిలోని బోయినవారిపాలెంలో రాష్ట్ర స్థాయి పోలురాధా ఎడ్ల పందేలు నిర్వహించారు. ఎడ్ల బలప్రదర్శన పోటీలను ఎమ్మెల్సీ సునీతతోపాటు మాజీ మంత్రి పాలేటి, ఎంపీపీ గవిని శ్రీనివాస్, టీడీపీ నేత పోతుల సురేష్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ.. రైతులు, పశుపోషకులు, శ్రామికులు అధికంగా ఉన్న బోయినవారిపాలెంలో గత 15 ఏళ్లుగా క్రమం తప్పకుండా రాష్ట్ర స్థాయి ఎడ్ల బలప్రదర్శన పోటీలు నిర్వహించడం గ్రామస్తుల ఐక్యతకు ప్రతిరూపం అన్నారు. పోటీల్లో పాల్గొనేందుకు గుంటూరు, ప్రకాశం, కృష్ణా జిల్లాల నుంచి పశుపోషకులు 25 ఎడ్ల జతలతో తరలివచ్చారు. పోటీలు ఆద్యంతం హోరాహోరీగా సాగాయి. ఎడ్ల పోటీలను తిలకించేందుకు చీరాల నియోజకవర్గంతోపాటుగా జిల్లాలోని వివిధ మండలాల ప్రజలు, పశుపోషకులు పెద్ద సంఖ్యలో హాజరు కావడంతో తిరునాళ్లను తలపించింది. కార్యక్రమంలో ఎంపీటీసీ మాజీ సభ్యుడు బోయిన కేశవులు, శ్రీను, రాజు, శ్రీనివాస్, బాబు, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ప్రేక్షకులతో తిరునాళ్లను తలపించిన బోయినవారిపాలెం

విజేతల వివరాలు..

చీరాల మండలం బోయినవారిపాలేనికి ఆళ్ల హరికృష్ణయాదవ్, గొర్ల పోతురాజుకు చెందిన ఎడ్లు నిర్ణీత పది నిమిషాల వ్యవ ధిలో 3,864 అడుగుల మేర బండి లాగి ప్రథమ స్థానంలో నిలిచాయి. గుంటూరు జిల్లా పగడంవారిపాలేనికి చెందిన కుంచాల వేదశ్రీలతారెడ్డి ఎడ్లు 3,850 అగుగులు లాగి ద్వితీయ స్థానంలో, గుంటూరు జిల్లా గార్లపాడుకు చెందిన నల్లూరి బాపనయ్య చౌదరి ఎడ్లు 3,803 అడుగుల మేర లాగి తృతీయ స్థానంలో, కృష్ణా జిల్లా బడేవారిపాలేనికి చెందిన వంగవీటి రాధా యువసేన గుడివాక రమణ ఎడ్లు 3685 అడుగులు లాగి చతుర్థ స్థానంలో నిలిచాయి. విజేతలకు ప్రథమ, ద్వితీయ, తృతీయ, చతుర్థ బహుమతులు వరుసగా రూ.15 వేలు, రూ.12 వేలు, రూ.7 వేలు, రూ.5,116ను నిర్వాహకులు అందజేశారు.

ముగిసిన షటిల్‌బ్యాడ్మింటన్ టోర్నీ


విజేతలకు బహుమతులిస్తున్న నిర్వాహకులు

కందుకూరు అర్బన్: స్థానిక టీఆర్‌ఆర్ కళాశాలలో నిర్వహించిన జిల్లా స్థాయి షటిల్ బ్యాడ్మింటన్ టోర్నమెంట్ సోమవారం ముగిసింది. కందుకూరు షటిల్ ఫ్రెండ్స్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ టోర్నమెంట్‌లో 70 టీమ్‌లు పాల్గొన్నాయి. పోటీల్లో పొదిలికి చెందిన షబ్బీర్, నాగేశ్వర రావు టీమ్ మొదటి బహుమతి రూ.6 వేలు, ఒంగోలుకు చెందిన అజయ్, రెహమాన్ టీమ్ రెండో బహుమతి రూ 4 వేలు, కందుకూరుకు చెందిన సంపత్‌కూమార్, శ్రీహరి టీమ్ మూడో బహుమతి రూ.3 వేలు, పామూరుకు చెందిన ఖాజా, రవీంద్ర టీమ్ నాలుగో బహుమతి రూ.2 వేలు, కందుకూరుకు చెందిన మురళి, చంద్రశేఖర్ టీమ్ ఐదో బహుమతి రూ.1,000 సాధించారని నిర్వాహకులు కోటేశ్వరరావు, నరేష్, రవి, ఉదయ్, రఫీ, ఈశ్వర్, డేవిడ్, అంజి, రాజా తెలిపారు.

ప్రజా సంకల్ప యాత్ర

కడదాకా నీవెంటే..



ఎవరో తెలియదు.. ఎందుకో తెలియదు.. వైఎస్ రాజశేఖరరెడ్డిపై ప్రేమాభిమానాలు పెంచుకున్నారు. ఆ కుటుంబానికి అండగా ఉండాలని నిశ్చయించుకున్నారు. వందల కిలోమీటర్ల దూరం నడుస్తూ అభిమానాన్ని చాటుకుంటున్నారు.. కృష్ణా జిల్లా గుడివాడకు చెందిన వైఎస్.ప్రశాంత్, గుంటూరు జిల్లా మల్లయపాళెంకు చెందిన లంకపోటు సుబ్బారెడ్డి. గతంలో వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చేపట్టిన ఓదార్పు యాత్ర.. వైఎస్ షర్మిల చేపట్టిన పాదయాత్రల్లో తుదివరకు నడిచి తమ అభిమానాన్ని చాటుకున్నారు. ఇప్పుడు ప్రజాసంకల్పయాత్రలో ఇడుపులపాయ నుంచి నడుస్తూ వస్తున్నట్లు వారు పేర్కొన్నారు.

–చిత్తూరు అర్బన్

మూగ వేదన!



తంబళ్లపల్లెలోని సిద్ధారెడ్డి కాలనీకి చెందిన డి రాజేశ్వరికి మాటలు రావు. పుట్టకతోనే మూగ. వికలాంగ పింఛన్ మంజూరు కోసం ముప్పుతిప్పలు పడాల్సి వస్తోంది. మాటలు రావని చెప్పడానికి సాక్ష్యం కావాలని అధికారులు చెప్పడంతో వైద్యుల వద్దకు వెళ్లింది. వారిచ్చిన ధ్రువీకరణ పత్రంలో 42 శాతం మాత్రమే వైకల్యం ఉండడంతో రాజేశ్వరి పింఛన్‌పై ఆశలు వదులుకుంది. పర్సెంటేజీతో పనిలేకుండా వైకల్యం ఉన్నవారందరికీ పింఛన్ ఇవ్వాలని రాజేశ్వరి తన సహాయకురాలి ద్వారా జగన్ వద్ద మొరపెట్టుకున్నారు.

– చిత్తూరు అర్బన్

ఎన్నాళ్లీ నోటీసులు?



'ఎప్పుడో బ్యాంకులో బంగారు కుదువబెట్టి లోను తీసుకున్నానప్పా. దాన్ని కట్టేసి వస్తువులు (ఆభరణాలు) కూడా తెచ్చేసినా. కానీ ఇంకా నేను అప్పు కట్టాలని బ్యాంకు వాళ్లు నోటీసులు పంపుతానే ఉండారు. ఎవుర్నిపోయి అడిగేదప్పా..' అంటూ కురబలకోట మండలం గొర్లవారిపల్లెకు చెందిన ఆనందరెడ్డి వైఎస్ జగన్ వద్ద ఆవేదన వ్యక్తం చేశారు. తంబళ్లపల్లె నియోజకవర్గం కడపక్రాస్ వద్ద వైఎస్ జగన్‌తో పాటు ప్రజాసంకల్ప యాత్రలో నడిచిన ఆనందరెడ్డి తన బాధల్ని చెప్పుకున్నారు. చిన్నతిప్ప సముద్రం ఇండియన్ బ్యాంకులో బంగారు ఆభరణాలపై రుణం తీసుకుని చెల్లించేసినప్పటికీ ఇంకా బ్యాంకు అధికారుల నుంచి నోటీసులు వస్తూనే ఉన్నాయన్నారు.

కష్టాలు..కన్నీళ్లు



'అయ్యా.. ఓ ముఖ్యమంత్రి బిడ్డె ఉండి నువ్వీ ఎండలో తిరగతా ఉండావు. పగోడికీ వద్దయ్యా ఈ కష్టం. మాలాంటి కూలినాలీ సేసెటోల్ని ఈ గవర్నమెంటు రోజుకో మోసం సేస్తా ఉండాది. లోనంతా తోసేస్తామన్నారు. ఇళ్లు కట్టిస్తామన్నారు. ఎక్కడ కట్టించినారు..? అంతా మోసం. మీకండాగా మేముంటాం..' అంటూ చింపిరెడ్డిగారిపల్లెకు చెందిన రైతు చిన్నప్ప వైఎస్ జగన్ ఎదుట కన్నీళ్లు పెట్టుకున్నారు. ఈయన్ను వైఎస్ జగన్ ఆప్యాయంగా ఆలింగనం చేసుకోవడంతో ఒక్కసారిగా ఉద్వేగానికిలోనై కన్నీళ్లు పెట్టుకున్నారు.

రూపాయి కూడా రాలేదు



'సామీ.. పొలంలో నీళ్లు లేవు. కూలీనాలీ చేసి బతకతా ఉండాం. పాడి కోసం బ్యాంకులో నగలు పెట్టి 2013లో డబ్బు తీసుకున్నా. ఎలక్షన్‌కు ముందు చంద్రబాబు రుణమాఫీ చేస్తామన్నారు. కానీ మాకేమీ సేయకపోవడంతో డబ్బు కట్టేసి నగలు తెచ్చుకున్నా. మళ్లీ రూ.64 వేలు లోను తీసుకున్నా. అది కూడా కట్టేసినా. కానీ నా అప్పును కొట్టేస్తా ఉండామని రుణమాఫీ కాయితాన్నిచ్చారు. బ్యాంక్‌కు వెళితే రూపాయి కూడా రాలేదని సెబుతా ఉండారు' అంటూ గుర్రంకొండ మండలం మర్రిమేకలపల్లెకు చెందిన రైతు పోటగనం నాగిరెడ్డి వైఎస్ జగన్ వద్ద ఆవేదన వ్యక్తం చేశారు. సీటీఎం వద్ద జననేతను కలిసి ప్రభుత్వం తనకు అందచేసిన రుణమాఫీ పత్రాన్ని చూపించారు.

జనహితుడు



మదనపల్లె నియోజకవర్గంలోని చిన్నతిప్పసముద్రంలో సోమవారం ప్రజా సంకల్పయాత్రకు స్వాగతం పలుకుతున్న జనం

నాలుగేళ్ల టీడీపీ పాలన అంతా అస్తవ్యస్తం
రోజులు గడుస్తున్నా దరి చేరని సంక్షేమం
దోపిడీ రాజ్యంలో నలిగిపోతున్న జనం
అరాచక ప్రభుత్వం ఇంకెన్నాళ్లంటున్న ప్రజానీకం

నేనున్నానంటూ జననేత అడుగేసిన తరుణం
బడుగు బలహీన వర్గాల్లో గుండె నిండా ధైర్యం
నవరత్నాలతో వెల్లివిరిసిన ఆనందం
రాజన్న రాజ్యం మళ్లీ తెస్తారనే నమ్మకం

పేదల జీవితాల్లో వెలుగులు నింపాలనే ఆశయం
రైతు కష్టానికి ప్రతిఫలం దక్కాలనే ధ్యేయం
ప్రతి ఇంటా ఆనంద కాంతులు నింపాలనే లక్ష్యం
ఇదే జనహితుడి సంకల్పం.



జగన్‌కు అభివాదం చేస్తున్న మట్టివారిపల్లె గ్రామస్తులు



ఆర్‌సి కురవపల్లెలో రైతు కష్టాన్ని ఆలకిస్తూ..

- మరువలేని అభిమానం



వైఎస్సార్, జగన్ చిత్రపటాన్ని అందజేస్తున్న అభిమానులు

- మీ వెంటే..



జగన్‌మోహన్‌రెడ్డి వెంట నడుస్తున్న అక్కాచెల్లెమ్మలు

- సంకల్ప సారథులు



ముదివేడు వద్ద పాదయాత్రలో ఎంపీ విజయసాయిరెడ్డి, ఎమ్మెల్యేలు నారాయణస్వామి, సునీల్‌కుమార్

మధుర జ్ఞాపకం



సిద్ధారెడ్డిగారిపల్లెలో వైఎస్ జగన్‌తో చెల్లెమ్మల సెల్ఫీ

అవ్వకు భరోసా



కడప క్రాస్ వద్ద అవ్వను పలకరిస్తున్న మనవడు

కష్టాలు వింటూ..



అవ్వ కష్టాలు తెలుసుకుంటున్న జననేత

ప్రగతి రథానికి బాసటగా



వైఎస్ జగన్‌తో ఆర్టీసీ డ్రైవర్, కండక్టర్ కరచాలనం



మిద్దెపై నుంచి జగన్‌కు అభివాదం చేస్తున్న అభిమానులు

Praja Sankalpa Yaatra

సంకల్పానికి బాసటగా



అడ్డగిద్దవారిపల్లె వద్ద జగన్ రాక కోసం వేచి ఉన్న మహిళలు

- ఎదురుచూపు



మదనపల్లె : చిలకవారిపల్లెలో జననేతను చూసేందుకు..

- నవశకం



కాయలవారిపల్లెలో నవరత్నాలను వివరిస్తున్న జగన్

- ఆత్మీయ స్పర్శ



కడప క్రాస్ వద్ద ప్రయాణికులతో జగన్ కరచాలనం

- నేనున్నా..



అడ్డగిద్దవారిపల్లె వద్ద అక్కాచెల్లెమ్మలతో మాటామంతి